తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శుక్రవారం డిసెంబర్ 26 2025 | సంపుటి :03 | సంచిక :175 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ



- ఢిల్లీ చర్చిలో ప్రధాని మోదీ: దేశ రాజధానిలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు.
- ప్రార్థనల్లో భాగస్వామ్యం: అక్కడ కొందరు క్రైస్తవులతో కలిసి ప్రధాని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
- శుభాకాంక్షల వెల్లువ: సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వేడుకల ఫొటోలను పంచుకుంటూ ప్రజలకు క్రిస్మస్ ర

శుభాకాంక్షలు తెలిపారు. పేజి 2లో

## ప్రతిదానికీ ఆ ఒక్క కుటుంబ సభ్యుల పేర్లే: మోదీ విమర్శలు

దేశాభివృద్ధి కోసం పాటుపడిన నేతలను తమ పార్టీ గుర్తిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఒకే కుటుంబాన్ని కీర్తించాయని, ఎందరో జాతీయ నాయకులను విస్మరించాయని గాంధీ-నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శించారు. పేజి 2లో

## సైనికులు ఇన్‌స్టాగ్రామ్ వాడొచ్చు.. కానీ: ఆర్మీ కీలక నిర్ణయం

సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ.. తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు సమాచారం.



# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం.. డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడం వల్లే..!

చిత్రదుర్గ: కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. చిత్రదుర్గ జిల్లాలో జరిగిన ఈ ఘటనలో ప్రైవేటు బస్సు డీజిల్ ట్యాంక్‌ను కంటెయినర్ లారీ ఢీకొట్టడమే దీనికి కారణమని పోలీసులు తెలిపారు. గురువారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి గోకర్ణకు వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.



## భీమవరం డీఎస్పీ జయసూర్యపై బదిలీ వేటు




అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని పలువురు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. కొందరి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని, కూటమి నేతల పేర్లు వాడుతున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్.. ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్ చేసి మాట్లాడారు. డీఎస్పీపై వెంటనే తనకు నివేదిక పంపాలని కోరారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలన్నారు. భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికి, డీజీపీకి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది. పేజి 2లో

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి



- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. పేజి 2లో

## కేంద్రమంత్రి శిరాజ్‌కు చంద్రబాబు అల్పాహార విందు

వాజిపేయ్ విగ్రహావిష్కరణకు వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు అల్పాహార విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం చేరుకున్నారు. పేజి 2లో

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ పోలీసులు




అమరావతి: అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న నేరాలను గుర్తించారు. ఈ కేసులో హెూ హుడే అనే విదేశీ నిందితుడిని పశ్చిమ బెంగాల్‌లో అరెస్ట్ చేసినట్లు సమాచారం. డైరెక్టరేట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సహకారంతో భారీ క్రైమ్ నెట్‌వర్క్‌ను సీఐడీ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. సైబర్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పేజి 2లో

## పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత
101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి


2లో

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం



సిద్దిపేట: అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. పేజి 2లో

# ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

## జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం

### మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు



సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జరగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. పేజి 2లో

# తిరుమలకు పోటెత్తిన భక్తులు.. శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు


అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద ఎస్ ఎస్ డీ టోకెన్ల కోసం వేచి ఉన్న భక్తులు

తిరుమల: తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్లలోని భక్తులకు తాగునీరు, పాలు, టీ, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకులు నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్‌ల పరిస్థితిని ఎప్పటికప్పుడు తితిదే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లన్నీ నిండిపోవడంతో యాత్రికుల వసతి సముదాయంలో ఉంటూ శుక్రవారం ఉదయం సర్వదర్శనం క్యూలైన్‌లోకి రావాలని భక్తులకు తితిదే విజ్ఞప్తి చేసింది. బుధవారం శ్రీవారిని 73,524 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.88 కోట్లు హుండీ కానుకలు లభించాయి. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. పేజి 2లో

# సంపాదకీయం

## బిహార్‌లో నితీశ్ నైతిక దుర్మార్గం

ఒక ముఖ్యమంత్రి అలా ప్రవర్తించవచ్చునా? బిహార్‌లో పది రోజుల క్రితం ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తన విధి నిర్వర్తిస్తూ అనూహ్యంగా అనుచిత రీతిలో వ్యవహరించడం పూర్తిగా ఆక్షేపణీయం. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో కొత్త ఆయుష్ (ఆయుర్వేద, హోమియోపతి, యునాని) వైద్యులకు నియామక లేఖల పంపిణీ కార్యక్రమమది. కొత్తగా నియమితురాలైన ఒక ముస్లిం మహిళా ఆయుష్ డాక్టర్‌కు అపాయింట్‌మెంట్ లెటర్ అందజేస్తూ నితీశ్ మహాశయుడు ఆమె ధరించిన హిజాబ్‌ను పట్టుకుని 'ఇదేమిటి?' అని అడుగుతూ లాగివేశారు! ముఖ్యమంత్రి వెనుక నిలుచున్న ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ముఖ్యమంత్రి ఆ అనుచిత చర్యకు పాల్పడకుండా నివారించడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అక్కడే ఉన్న ఆరోగ్యమంత్రి మంగళ్ పాండేతో పాటు మరొక ఉన్నతాధికారి సైతం ముఖ్యమంత్రి వింత ప్రవర్తనను వారించకుండా నవ్వుతూ చూస్తుండిపోయారు. ముఖ్యమంత్రి నితీశ్ బహిరంగంగా పాల్పడిన ఆ చెడ్డ పని న్యాయస్థానం శిక్షింపదగిన నేరం. మామూలు నేరానికి మించిన అపరాధమది. ఆ మహిళా డాక్టర్ వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక సమగ్రత, గౌరవంపై దాడి అది (స్త్రీల శారీరక సమగ్రత లేదా స్వయంప్రతిపత్తిని గుర్తించడం కనీస సంస్కారం. పునరుత్పత్తి ఎంపికలు అంటే గర్భధారణ, గర్భనిరోధకం, గర్భస్రావం మొదలైన విషయాలలో స్వంత శరీరం గురించి స్వయంగా నిర్ణయించుకునే హక్కు స్త్రీకి ఉన్నది. స్త్రీ స్వాభావిక విలువను గౌరవించకపోవడం, లైంగిక వేధింపులకు పాల్పడడం స్త్రీ వ్యక్తిత్వంపై అమానవీయ దాడి అవుతుంది. స్త్రీల శారీరక స్వయం ప్రతిపత్తిని ఆమె ప్రాథమిక హక్కుగా భారత రాజ్యాంగ అధికరణ 21 గుర్తించింది. శారీరక సమగ్రతను గోప్యత, స్వేచ్ఛ మానవ గౌరవంతో అనుసంధానించింది). మహిళ నమ్రత లేదా సౌమ్యతకు భంగం కలిగించడానికి వ్యతిరేకంగా, స్త్రీలకు రక్షణలు కల్పిస్తున్న నేర విచారణా చట్టం పరిధిలోకి స్త్రీ వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక సమగ్రత, గౌరవంపై దాడి చర్యలు వస్తాయి. అంతేకాదు, ప్రాథమిక న్యాయసూత్రాల వివేకం ప్రకారం మహిళా ఆయుష్ డాక్టర్ పట్ల ముఖ్యమంత్రి నితీశ్ అనుచిత ప్రవర్తన నైతిక దుర్మార్గం అవుతుంది. అటువంటి సిగ్గుమాలిన నైచ్యానికి పాల్పడిన వారిని పదవులు లేదా ఉద్యోగాల నుంచి తొలగించేందుకు దీన్ని తగిన కారణంగా న్యాయస్థానాలు దశాబ్దాల నుంచీ పరిగణిస్తున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ బహిరంగ అనైతిక ప్రవర్తన రాజ్యాంగ హక్కులు అయిన గౌరవం, స్వేచ్ఛ, గోప్యతలను ఉల్లంఘించడమే, సందేహం లేదు. బిహార్ ముఖ్యమంత్రి ఉదంతంలో ఈ ఉల్లంఘన మనం గుర్తించవలసిన మరీ ముఖ్యమైన నేరం.

చెప్పవచ్చినదేమిటంటే ముఖ్యమంత్రి నితీశ్ చర్య ఆ బాధిత మహిళా డాక్టర్‌కే కాకుండా, ఆమె వలే ప్రభుత్వ సర్వీసుకు ఎంపికైన ఇతర మహిళా డాక్టర్లకూ మతస్వేచ్ఛ పరంగానే కాకుండా, జెండర్ సమానత్వం విషయంలో కూడా తక్షణ, ప్రతికూల పర్యవసానాలను తప్పక సృష్టించే అవకాశాన్ని సూచిస్తోంది. తప్పుడు ప్రవర్తనా రీతులకు కారకుడు అయిన ముఖ్యమంత్రి పాలనలో ఉండే పరిస్థితులు ముస్లిం మహిళలకు సురక్షితమైనవేనా? పాలనా వ్యవహారాలను నిర్దేశించే మంత్రి పదవులలో ఉన్నవారు, ఉన్నతస్థాయి ప్రభుత్వాధికారులు బహిరంగంగా నైతిక నైచ్యానికి నిర్భయంగా పాల్పడేందుకు అనుమతిస్తున్న పరిస్థితులలో, మహిళలు నిశ్చింతగా విధులు నిర్వర్తించేందుకు వీలైన పని ప్రదేశాలు ఉంటాయా? ఇప్పుడు సమస్త న్యాయస్థానాలూ స్త్రీలకు సమాన హక్కులు ఉన్నాయని వక్కాణిస్తున్నాయి. మహిళా గౌరవం, స్వయం ప్రతిపత్తి గురించి గంభీరంగా మాట్లాడుతున్నాయి. అయితే కోర్టుల వెలుపల విశాల సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

## పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

మొదటి పేజీ తరువాయి

దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్బంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు.

పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

మొదటి పేజీ తరువాయి

ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి,

అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్... దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతీ కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు.అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్దాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## కేంద్రమంత్రి శిరాజ్‌కు చంద్రబాబు అల్పాహార విందు

మొదటి పేజీ తరువాయి

తన నివాసానికి రావాల్సిందిన కేంద్రమంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు ఉదయం సీఎం నివాసానికి చేరుకున్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు కలిసి అమరావతికి బయలుదేరి వెళ్ళారు. రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని సీఎం, కేంద్రమంత్రి ఆవిష్కరించారు. అక్కడే వాజ్‌పేయి స్మృతి వనం ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈరోజుతో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ముగియనుంది. బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఈనెల 11 న ధర్మవరంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఇందులో భాగంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో సుపరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పేయి విగ్రహాలను నేతలు ఆవిష్కరించారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా నేడు 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన స్మృతి వనాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీవీఎన్ మాధవ్ కలిసి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు.. శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు

మొదటి పేజీ తరువాయి

దీంతో భక్తులు యాత్రికుల వసతి సముదాయాలు, శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సాధారణ షెడ్లలో సేద తీరుతున్నారు. మరికొన్ని రోజులు ఈ రద్దీ కొనసాగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

అలిపిరిలో టోకెన్ల కోసం..

అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద సర్వదర్శనం (ఎస్?ఎస్?డీ) టోకెన్ల కోసం రద్దీ నెలకొంది. కోటా పూర్తికావడంతో అధిక సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం ఒక్కసారిగా ఎగబడటంతో విధుల్లో ఉన్న పోలీసు, తితిదే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితి అదుపు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. టోకెన్ల కోటా పూర్తయిందని తితిదే సిబ్బంది ప్రకటించడంతో.. భక్తులు తిరుమలకు పయనమయ్యారు. మరో వైపు తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీకి కొంత సమయం పడుతోంది. అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరడంతో రద్దీని నియంత్రిస్తున్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

దిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

## ప్రతిదానికీ ఆ ఒక్క కుటుంబ సభ్యుల పేర్లే: మోదీ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

మాజీ ప్రధాని వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో గురువారం జాతీయ స్మారకాన్ని, ప్రాంగణాన్ని (రాష్ట్రీయ ప్రేరణా స్థల్) మోదీ ప్రారంభించారు . ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడారు.దేశానికి సేవలందించిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయీల 65 అడుగుల ఎత్తైన విగ్రహాలను రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌లో ఏర్పాటు చేశారు. వాటితోపాటు మ్యూజియాన్ని నిర్మించారు. రూ.230 కోట్లతో 65 ఎకరాల్లో ఈ నిర్మాణాలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసినవారిని ఉద్దేశించి మోదీ మాట్లాడారు. "ప్రతిదానికీ ఒకే ఒక్క కుటుంబానికి చెందిన వ్యక్తుల పేర్లను మాత్రమే పెట్టేవారు. ఎందరో జాతీయ నాయకులను విస్మరించారు. ప్రతిపక్షాలతో సంబంధం ఉన్నవారిని అగౌరవపరిచారు.

క్రీడల్లో బంధుప్రీతి ఆనాడే అంతమైంది: ప్రధాని మోదీ

కానీ, భాజపా ప్రభుత్వం వారికి సముచిత స్థానం కల్పిస్తోంది. భారత ఐక్యత కోసం కృషి చేసిన వారి సేవలను గుర్తిస్తోంది. వాజ్‌పేయీ, మదన్ మోహన్ మాలవీయ(ఈ రోజే జయంతి) దేశ నిర్మాణంలో చెరగని మద్ర వేశారు" అని పేర్కొన్నారు. "గత 11 ఏళ్లలో ప్రపంచంలోనే భారత్ రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ల తయారీ కేంద్రంగా మారిందని తెలిస్తే.. ఇప్పుడు అటల్‌జీ ఎక్కడున్నా సంతోషిస్తారు" అని అన్నారు. ఆయన పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం.. దేశంలోనే మొబైల్ తయారీలో ముందంజలో ఉందన్నారు.ద

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ పోలీసులు

మొదటి పేజీ తరువాయి

కంబోడియాలో కాల్ సెంటర్లు ఏర్పాటు చేసిన నిందితులు.. విశాఖతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశాలో సిమ్ బాక్స్ కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు గుర్తించారు. వీటి ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నెట్‌వర్క్ కాల్స్‌కు సర్వర్లు, సిమ్ కార్డులు ఎక్కడి నుంచి పనిచేస్తున్నాయనే విషయాలను ఆరా తీశారు. ఇతరుల ధ్రువపత్రాలతో భారీగా మ్యూల్ సిమ్ కార్డులు తీసుకుని సిమ్ బాక్స్‌లను ఏర్పాటు చేసినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించనున్నారు.

## ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్టాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్మంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అద్భుతమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డీ కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

# కూకట్పల్లి భాజపా కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్పాయ్ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారతరత్న, భారత మాజీ ప్రధాని, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు, దేశ ఐక్యతకు ప్రతీక స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలు మేడ్చల్%–%మల్కాజ్గిరి జిల్లా అటల్ జీ శతజయంతి ఉత్సవాల కన్వీనర్ అర్షణపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కూకట్‌పల్లి బిజెపి సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించగా, పార్టీ



నాయకులు కార్యకర్తలతో కలిసి వడ్డేపల్లి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నిరంతరంగా పోరాడుతూ సేవలందిస్తున్న సీనియర్ నాయకులను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించి పార్టీ పట్ల వారి అంకితభావాన్ని కొనియాడారు.
అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి కేవలం ప్రధాని మాత్రమే కాకుండా భారత రాజకీయాలకు గౌరవం, విలువలు, నైతికత నేర్పిన మహానేత అని పేర్కొన్నారు. దేశ భద్రత, ఐక్యత, అభివృద్ధి విషయంలో రాజీ లేని నాయకత్వాన్ని అందించిన అటల్ జీ ఆశయాలే నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నూతన భారతంగా అవతరించాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో దేశం నిర్లక్ష్యం, అస్థిరతకు లోనైతే, అటల్ జీ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై గౌరవం పొందిందని గుర్తుచేశారు. అటల్ జీ చూపిన మార్గంలో నడవడమే ప్రతి బిజెపి కార్యకర్త యొక్క బాధ్యత అని స్పష్టం చేస్తూ, పార్టీ సిద్ధాంతాల కోసం చివరి శ్వాస వరకూ పోరాడతామని ఆయన దృఢసంకల్పం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు నాయినేని పద్మారావు, పద్మయ్య, పాపారావు, ఈరంటి సాయికుమార్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్టాశంకర్ రెడ్డి, దుర్గా ప్రసాద్ రావు, ప్రశాంత్ రావు, రమణారెడ్డి, ఫణీంద్ర శర్మ, విశాల్ సాగర్, క్రాంతి, భాస్కర్, దారసాయి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయ్ చిత్ర పటానికి నివాళులు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా (ప్రతినిధి,అనపర్తి/రామవరం):**
భారతదేశ రాజకీయ చరిత్రలో గొప్ప రాజకీయవేత్త అయిన భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం అనపర్తి మండలం రామవరం లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రధాని వాజ్ పేయ్ చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి బిజెపి,కూటమి నేతలు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానిగా దేశానికి వాజ్ పేయ్ అందించిన కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేత నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి,అనపర్తి మండల బిజెపి అధ్యక్షులు కర్రి బుల్లి రెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి (కుతుకులూరు,),గిరడా గంగాభవాని(రామవరం), సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో...
## – ఘనంగా అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి ఉత్సవాలు





**తెలుగు వెలుగు:వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25బీ**
భారతమాత ముద్దుబిడ్డ మాజీ భారత ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి పుట్టిన రోజు సందర్భంగా వికారాబాద్ ఎన్నేపల్లి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద వాజ్ పాయి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, ఎన్ టి ఆర్ చౌరస్తాలో పట్టణ కమిటీ ఆధ్వర్యం లో గురువారం వేరువేరుగా వేడుకలు నిర్వహించారు. ఎన్నేపల్లి చౌరస్తా నందు వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి. శివరాజ్, ప్రధాన కార్యదర్శి రాయపల్లి మాధవి, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దన్నారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు వడ్ల రాములు, గొడుగు సుధాకర్ ఆచారి పలువురు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.
వికారాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నివాళి అర్పించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు శిరీష, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు ,యువమోర్చా నాయకులు పాల్గొనడం జరిగింది.
మహనీయుడు నిస్వార్థం, నిగర్వీ అయినా ఆభ్రమ్మ చారీ మాజీ ప్రధాని జన్మదినము సందర్భంగా వికారాబాద్ బీజేపీ నాయకులు వర్గపోరులో విడిపోయి ఒకే పార్టీ నాయకులు, కార్యకర్తలు వేరు – వేరుగా కార్యక్రమాలు చేయడాన్ని హిందూ సమాజంలో ఇంత కుళ్ళుభోతులు ఉన్నందుకే ఆ పార్టీ తెలంగాణ లో అధికారం చేపట్టడం లేదని స్వపక్షంలో సీనియర్ నాయకులను చికోడుతున్నారు.
వాజ్ పాయ్ గారు ఎంతటి నిష్కల్మషం కల్గిన వ్యక్తి అనడానికి కొన్ని పి ఎం హెూదాలో ఉన్న సమయంలో అయన ప్రసంగంలోని కొన్ని మాటలు ఉదహరించిన సీనియర్ నాయకులుచెప్పిన...
"అంధేరా చటేగా సూరజ్ నికలేగా
కమల్ ఖిలేగా" దార్శనికుడు, స్వాప్నికుడు,సుపరిపాలన సంస్కరణలకు ఆద్యుడు. రాజనీతిజ్ఞుడు. అందరికీ ఆప్తుడు. భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా వక్తలు ఉదాహరించారు.

# డ్రగ్స్ మహమ్మారిని అంతం చేసేందుకు 'మేము సైతం'




**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 25:**
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వంటి మహమ్మారులను అంతం చేసేందుకు పోలీసులతో కలిసి పనిచేస్తామని బర్కత్ పుర లోని అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అన్నారు. డ్రగ్స్ ను నిర్మూలించేందుకు తమవంతు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతపల్లి గ్రామంలో డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బేటి బచావో, బేటి పడావో పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై... జీవితాలు నాశనం చేసుకోవద్దని, చదువుకొని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ కు అలవాటు పడకుండా యువత జాగ్రత్తగా మెలగాలని అన్నారు. మత్తుకు అలవాటు పడితే జీవితం గాడితప్పుతుందని, భవిష్యత్తు అంధకారమవుతుందని వారు వివరించారు.

# ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశాన్ని బోధించిన క్రీస్తు మార్గము అందరికీ అనుసరణీయము...

## – పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రేమతత్వంతో విశ్వమానవాళి ప్రజల జీవితాలలో వెలుగులు పంచిన కరుణామయుడు యేసుక్రీస్తు అని పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.
యేసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని బాలానగర్ లోని చర్చ్ అఫ్ క్రిస్ట్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పాస్టర్ చిన్న రాజు స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే బేగంపేట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హస్సీ టోచర్ నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పరమ పవిత్రమైన యేసు క్రీస్తు ఈ భూమిపై అవతరించిన రోజు క్రిస్మస్ అని, సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి నిస్వార్థంగా సేవ చేయడం, మనకు కీడు చేసిన వారినీ క్షమించే మహెూన్నత గుణం ఆయన జీవితం నుండి మనం నేర్చుకోవాల్సిన సత్యాలు అని అన్నారు. యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపైనా ఉంటూ ప్రపంచ శాంతి దూత అయినా జీసస్ విశ్వ మానవాళికి శ్రేయస్సుకు కృషి చేస్తారన్నారు. భారతదేశం భిన్న మతాల, కులాల, సమూహమని మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమని అందరం కలసి మెలసి జీవించాలని ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలని ప్రేమను పంచమని ఏసుక్రీస్తు మానవాళికి బోధించారని బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశం అందిస్తుందన్నారు. సర్వమత ఐక్యతతో అందరం కలిసి మెలసి ముందుకు సాగాలని, మతసామరస్యమే మన బలం అన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. అన్ని మతాల ఐక్యత, సామాజిక సౌహార్దాన్నిపెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలందరి శ్రేయస్సు, సమాన అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వ నిరంతర సంకల్పం అన్నారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యం మరియు సుఖశాంతులతో వర్ధిల్లి, ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, బేగంపేట్ రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాట్టే ప్రసన్న కుమార్, హేమంత్, మహేందర్, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బాల, యువ నాయకులు భరత్, జెల్ల శివ, పర్వేజ్, భరత్ వంశీ, చంద్రకళ, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహ ఆవిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ చౌరస్తాలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన అటల్ జీ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



పాల్గొని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి కేవలం భారతదేశ మాజీ ప్రధాని మాత్రమే కాకుండా, భారత రాజకీయాలకు మార్గదర్శకుడైన యుగపురుషుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సుశాసనమే లక్ష్యంగా పనిచేసిన ఆయన నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా గౌరవం పొందిందని పేర్కొన్నారు. "భారత్ ఏ భూభాగపు ముక్క కాదు, జీవంతమైన మహాసభ్యత" అనే అటల్ జీ భావజాలం నేటి తరాలకు దిక్సూచి అని తెలిపారు.
పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అటల్ జీ ఆశయాలు, విలువలు యువత ఆచరించాల్సిన ఆదర్శమని, ఆయన చూపిన బాటలోనే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టంచేశారు.
ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్షణపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన శేఖాపూర్ రోడ్డును పరిశీలించిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :25**
జహీరాబాద్ నుండి వయా శేఖాపూర్ కర్ణాటక బార్డర్ బోనస్ పూర్ వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యుడు కొనింటి మాణిక్ రావు అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో నిధులను మంజూరు చేయించారు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులను చేయించడం లేదు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ తమ ప్రయాణ గమ్యాన్ని చేరుకుంటు జహీరాబాద్ మండలంలోని హెూతి కె గ్రామం మీదుగా ప్రయాణిస్తూ శేకపూర్ గ్రామం మీదుగా మల్చేల్మా, పర్శపల్లి, బడం పెట్, మనియార్ పల్లి, ఆనేగుంట, మల్చేల్మా, కుంచారం, తాండూర్ కు వెళ్లే వాహనదారులు నిత్యం



గుంతలమాయమైన రోడ్డుపై ప్రయాణిస్తూ తరచు ప్రమాదాల బారిన పడటమే కాకుండా కొందరి ప్రాణాలను సైతం కోల్పోయారు అతికష్టమైన ప్రయాణాన్ని సాగిస్తూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయనిస్తున్నారు. గురువారం నాడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ,శేకపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చెష్మోద్దీన్ ,రేషన్ డీలర్స్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది విజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై పడ్డ గుంతలను పరిశీలించి పక్షం రోజుల్లో రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టకపోతే సమీప గ్రామాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని, అక్కడ కూడా స్పందన రాకపోతే శేకపూర్, మల్చేల్మా, అనేగుంట, పర్శపల్లి, గోటిగార్ పల్లి బడం పెట్ గ్రామ ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సైఫోద్దీన్ మొహమ్మద్ జాహిద్, మొహమ్మద్ పాష, సదర్ షైబ్ పాశ ,ఇసాక్ షాబొద్దీన్ ,పాష భాయ్ మాచి రెడ్డి పల్లి ,మాజీ ఎంపీటీసీ నారాయణ్ గౌడ్ ,ఖుర్షిద్ మాజి సర్పంచ్ జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
క్రిస్మస్ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లోని శ్రీ గోధా కృష్ణ ఫంక్షన్ హాల్లో గాడ్స్ టెంపుల్ చర్చ్ నిర్వాహకులు పాస్టర్ ఎం.వి థామస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అధితులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్టియన్ సోదరి సోదరిమనులకు మెర్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అటల్ బిహారీ వాజ్‌పేయీ 101వ జయంతి

## - చర్లపల్లి డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు





**కాప్రా ప్రతినిధి తెలుగు వెలుగు చర్లపల్లి డివిజన్, డిసెంబర్ 25:**
భారతరత్న, మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా గురువారం చర్లపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో చక్రిపురం చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ**
భారత అభివృద్ధి గమనంలో నవశకానికి నాంది పలికిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయీ పాలనాదక్షతకు ప్రతీక అని చల్ల ప్రభాకర్ గుర్తుచేశారు. సుపరిపాలనకు నూతన నిర్వచనం చెప్పిన వాజ్‌పేయీ గారి మాటల చాతుర్యం, నిర్ణయాల్లో దృఢసంకల్పం, దేశ ప్రయోజనాలపట్ల అచంచల నిబద్ధత భారత రాజకీయాల్లో ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని తెలిపారు.
రాష్ట్రనీతిజ్ఞత, ప్రజాస్వామ్య విలువలు మరియు దేశభక్తికి వాజ్‌పేయీ గారి జీవితం నిజమైన నిదర్శనమని, ఆయన ఆశయాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రభాకర్ అన్నారు.
కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాసుల సురేందర్ గౌడ్, దేవనాథం, ఆనంద్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గణేష్ ముదిరాజ్, లక్ష్మినారాయణ, సహదేవ గౌడ్, రమేష్ చౌదరి, విద్యాసాగర్, రాజు, కళావతి, శ్రీకాంత్, శివప్రసాద్, వెంకటేష్ యాదవ్, వెంకటేశ్వర్ల, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**- ఇట్లు, చర్లపల్లి డివిజన్ బీజేపీ**

# విప్లవవీరుడు సూరన్నకు క్రిస్మస్ శుభాకాంక్షలు: అనిల్ కుమార్



**ఎల్బీ నగర్ ప్రతినిధి డిసెంబర్ 25 తెలుగు వెలుగు**
సామాజిక ఉద్యమకారులు పోలిట్రిక్స్ పుస్తక రచయిత సూరన్న దంపతులకు పుష్పగుచ్చం ఇచ్చి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన అనిల్ కుమార్ యాదవ్ చిన్న వయసులోనే పుస్తకం రచించి అమ్ముడుపోని నవసమాజ నిర్మాణం కొరకు పాటుపడుతున్న సూరన్న యావత్ తెలంగాణ ప్రజలకు నిదర్శనం. పోలిట్రిక్స్ పుస్తకం నేటి యువతకు ఆదర్శం పుస్తకాన్ని రచించడమే కాకుండా గ్రామాల్లో వెళ్లి పాదయాత్ర చేసి ప్రజల్ని చైతన్యం చేసే గొప్ప బాధ్యతను భుజాలమీద వేసుకున్నారు సూరన్న.కేసులకు భయపడకుండా "నేను అమ్ముడుపోను మీరు అమ్ముడుపోకండి" అంటూ ధైర్యాన్ని నింపుతున్న సూరన్న సాహసాన్ని మెచ్చుకోవాల్సిందే.రాజకీయాల్లో, చట్టసభల్లో యువత ఉండాలని తాపత్రయ పడుతున్న విధానం చాలా గొప్పది కుల మతాలకు అతీతంగా ప్రేమగుణం దయాగుణం అనుసరించి నడుచుకోవడమే నిజమైన మానవత్వం.అదే మానవత్వం సూరన్న సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు.మంచి కార్యక్రమాల్లో ముందున్న సూరన్నను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవశక్తి రిపోర్టర్ దేవేందర్ కూడా పాల్గొన్నారు

# వికారాబాద్ నాగ దేవత దేవాలయం నందు

## - ప్రధాని సతీమసని యశోద బెన్ ప్రతేక పూజలు



**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25**
వికారాబాద్ లోని నాగదేవత ఆలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సతీమణి యశోద భేన్ ఆమె సోదరుడి తో పాటు దేవాలయం నందు, ఈ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల. రాజశేఖర్ రెడ్డి, ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, జి. శివరాజ్, ప్రధాన కార్యదర్శి. మాదవి, నాయకులు రాఘవేందర్, ప్యాట. శంకర్, కె. మోహన్ రెడ్డి, సుధాకర్ ఆచారి తదితరులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ప్రత్యర్థులు, ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు...



పండుగల్లో కేకులు ఒకే కేకును ఇద్దరు కట్ చేసి నోటితిపి చేసుకున్న సభాపతి గడ్డం ప్రసాదకుమార్, ఎన్నికల్లో ఓడిన మెతుకు ఆనంద్ క్రిస్మస్ సందర్భంగా ఒకటై పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
ఎన్నికల్లోనే పార్టీలు ఆతరువాత అందరు గిట్ల కలిసి మెలిసి ఉంటే బాగుంటది. కానీ క్యాడర్, కార్యకర్తలు ఉల్లాళ్ళ ఒకర్ని చుస్తే మరొకరికి పాముకు, ముంగీసకు ఉన్నంత పగలు ప్రతికారాలు బుగబుగా మంటాయి. ఒక్క తల్లీపిల్లలే తలో పార్టీకి అభిమానులుగా మారి తన్నుకున్న సంఘటన లు ఎన్నోవున్నాయి. ఇప్పటికైనా గీ సార్ల లాగా కలిసినప్పుడు అలై భలై తీసుకొని నిమ్మళంగా ఉండాలని సార్లు మంచి సందేశం ఇచ్చారని, పలువురు తారీపు చేస్తున్నారు.

## మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం: అమిత్ షా



**ఒడిశా స్టేట్ బ్యూరో తెలుగు వెలుగు**
ఒడిశా ఎన్కౌంటర్పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. తాజా ఎన్కౌంటర్తో నక్సల్ రహిత రాష్ట్రంగా ఒడిశా అడుగులు వేస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ లోపు మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. ఒడిశా, చత్తీస్ గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికే మరణించినట్లు తెలుస్తోంది. ఆయనపై రూ. 5 కోట్ల వరకు రివార్డు ఉంది.

## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. ఎస్ఐ మృతి



**హైదరాబాద్: మేడిపల్లి ప్రతినిధి డిసెంబర్ 25 తెలుగు వెలుగు**
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తన బైకుపై ఉప్పల్ నుండి అన్నోజిగూడ వెళ్తుండగా వెనుకున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన రఘుపతి(59) అనే ఏఆర్ ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు...

# భార్య విడాకుల నోటీసులు పంపిందని మనస్తాపం చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న భర్త



**ఘట్కేసర్ ప్రతినిధి డిసెంబర్ 25 తెలుగు వెలుగు .**
ఘాట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌కు చెందిన వెంకటేష్(40)కు, కీసరకు చెందిన మౌనికతో 2019లో వివాహం జరిపిన పెద్దలు వెంకటేష్ డ్రైవర్‌గా పని చేయగా, కీసర గురుకుల పాఠశాలలో స్వీపర్‌గా పని చేస్తున్న మౌనిక వీరికి సంతానం కలగకపోవడం.. కొంతకాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతుండడంతో కోర్టు నుండి విడాకుల నోటీసులు పంపిన భార్య మౌనిక దీంతో మనస్తాపానికి గురై, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న భర్త వెంకటేష్...

# క్రిస్మస్ పండుగ శాంతి ప్రేమ సోదర భావ విలువలను బోధిస్తుంది.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

- ప్రిన్స్ ఆఫ్ పీస్ మినిస్ట్రీ చర్చ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..
- క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్...





**జూబ్లీహిల్స్ ప్రతినిధి డిసెంబర్ 25 తెలుగు వెలుగు**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోనీ యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని ప్రిన్స్ ఆఫ్ పీస్ మినిస్ట్రీస్ చర్చ్ వారి ఆధ్వర్యంలో మహమ్మద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ సంబరాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి పండుగను అందరూ కలిసి జరుపుకోవడం మన రాష్ట్ర ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడంలో ముందుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు స్థానిక నాయకులు క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# యూనివర్సిటీ ఉద్యోగాలకు అభ్యర్థుల మాల్ ప్రాక్టీస్ ఇద్దరు అరెస్ట్

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘటన రిజిస్ట్రర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుకు నిర్వహించిన నాన్-టీచింగ్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో ఇద్దరు అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్టు గచ్చిబౌలిలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ డాక్టర్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు చేసినట్టు గచ్చిబౌలి సీఐ బాలరాజు తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, మైక్రోఫోన్లు, బ్లూటూత్ ఇయర్‌ఫోన్లు వంటి నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను కలిగి ఉన్నారని, పరీక్ష రాసేటప్పుడు వీటిని ఉపయోగించారని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా,

# కుంటలో దూకి మహిళ ఆత్మహత్య



**మర్కుక్ డిసెంబర్ 25, తెలుగు వెలుగు**
కుంటలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాములపర్తి గ్రామంలో చోటుచేసుకుంది మర్కుక్ ఎస్సై దామోదర్ తెలిపిన వివరాలు ఇలా సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ పాములపర్తి గ్రామానికి చెందిన బెల్దే పద్మ భర్త నాగరాజు ( 55) ఆమె పాములపర్తి గ్రామ శివారులోని ఒక కుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



**గజ్వేల్ డిసెంబర్ 25, తెలుగు వెలుగు**
మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియో గం చేసుకొవాలని దామనమైన సులోచన మల్లేశం యాదవ్ అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పకుండా వేయించాలని గ్రామ సర్పంచ్ దామనమైన సులోచన మల్లేశం యాదవ్ అన్నారు. గురువారం పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జ్యోతి,ఉప సర్పంచ్ బైరం రమేష్ ,డావు గారి యాదవ్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# గడెం శ్రీను పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన...

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్

- మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి,మరియు మంతెన మహిపాల్ రెడ్డి



**తెలుగు వెలుగు జనగాం జిల్లా**
స్టేషన్ ఘణపూర్ మండలంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన గడెం శ్రీను పార్థివదేహానికి పూలమాల వేసి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు,అలాగే భవిష్యత్తులో కుటుంబానికి ప్రతి కష్టంలో బిఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంసాని రాజు రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్ష్యులు మంతెన ధర్మరెడ్డి,చల్ల అనిల్ రెడ్డి,గాదె పురుషోత్తం,కొలిపాక రమేష్,భాస్కుల జైహింద్,మేకల ప్రవీణ్,జక్కుల సాంబరాజు,గుండె రంజిత్,గాదె శ్రీకాంత్,గాదె స్వామి తదితరులు పాల్గొన్నారు..గడెం శ్రీను పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూనా బిఆర్ఎస్ నాయకులు

# మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ని విచారించిన సిట్

## - ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన సిట్ అధికారులు



**హైదరాబాద్ బ్యూరో తెలుగు వెలుగు**
విచారణలో మాజీ డీజీపీకి సిట్ అధికారుల ప్రశ్నలు ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకరరావును నియమించడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయా? ఈ స్పెషల్ టీమ్ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్న విషయం అప్పటి పోలీస్ బాస్ గా మీకు తెలుసా? ఇంత పెద్ద ఆపరేషన్ జరుగుతున్నప్పుడు మీకు ఏ దశలో తెలిసింది? ప్రైవేటు వ్యక్తులను సైతం ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.. ఇలాంటి విషయాలు మీ దృష్టికి వచ్చిందా? ఇంత కీలకమైన ఆపరేషన్ జరుగుతున్న సమయంలో ఆనాటి ప్రభుత్వ పెద్దలతో మీరేమైనా మాట్లాడారా? వారు మీకేమైనా ఆదేశాలు ఇచ్చారా? ఫోన్ ట్యాపింగ్ అంశం పోలీసు వ్యవస్థకు సంబంధించిన విషయం నాకు తెలియదని మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన విషయం మీ దృష్టిలో ఉందా?

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రైస్తవుల గౌరవం పెంచేలా క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం
- అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ.
- మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్.



**గజ్వేల్ డిసెంబర్ 25, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవుల గౌరవం పెంచేలా క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంది అన్నారు ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్.మాట్లాడుతూ...క్రీస్తు బోధనలకు అనుగుణంగా ప్రజలు అందరు శాంతి మార్గంలో నడవాలని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారు తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాలకు ప్రభుత్వం సమప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు .క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి కోరారు.చర్చిలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు .అందరూ సర్వ మతాల ప్రజలు ఆరోగ్యం గా ఉండేలా ప్రార్థనలు చేయాలని ఈ సందర్భంగా కాంక్షించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్ది రాజిరెడ్డి, సర్పంచ్ బ్యాగారి ప్రబకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఫాస్టర్ టైటాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, స్వామి, రాములు పోచయ్య తదితరులు ఉన్నారు

## రాజు వెడ్స్ రాంబాయి సినీ నటుడు కనకం వెంకట్ కు ఘన సన్మానం..





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**

ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో నటించిన కనకం వెంకట్ ను బుధవారం అయ్యప్ప స్వామి సన్నిధిలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి జయేందర్ మాట్లాడుతూ.. కనకం వెంకట్ ఈ ప్రాంతంలో పెద్ద%శీ%పల్లి గ్రామంలో జీవనం కొనసాగిస్తూ సినీ రంగంపై ఇష్టంతో షార్ట్ ఫిలిమ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి నేడు వెండితెర వరకు ఎదగడం గర్వకారణం అని అన్నారు. నేటి వరకు సుమారు 19 సినిమాలలో నటిస్తూ తనదైన శైలిలో సత్తా చాటుకున్నారు. కుబేర, స్కైలాబ్, ఇంటింటి రామాయణం, పొట్టేలు, పిట్ట కథల, మోతే వారి లవ్ స్టోరీ, ఇలాంటి అనేక సినిమాలలో ప్రధాన భూమిక పోషించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట హీరో షోరూం అధినేత రాజేంద్రప్రసాద్, జయ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రతాపరెడ్డి, పబ్బు శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కబరిచిన ఐటీ కోర్ బృందానికి ప్రశంస పత్రాలు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో విధుల్లో రాణించిన ఐటీ కోర్ బృందాన్ని అభినందిస్తూ.. తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. హైదరాబాద్ డీజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సి.సి.టి.ఎన్.ఎస్ విధుల్లో రాణించిన ఐటీ కోర్ సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్, నర్సయ్య, రమేష్ తో పాటు హసన్ పర్తి కానిస్టేబుల్ సోమన్న, దుగ్గొండి కానిస్టేబుల్ రాకేష్, ఘన్పూర్ కానిస్టేబుల్ రాఘవేందర్ లను అదనపు డిజిపి అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకున్న ఐటీ కోర్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందిస్తున్న.. అప్పగించిన విధులను విజయవంతం పూర్తి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించబడుతాయని, అలాగే విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అధికారుల గుర్తింపుతో పాటు, శాఖపరమైన గుర్తింపు వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నరు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 25**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లేబర్ కాలనీ లో ఉన్న సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని, గురువారం క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.అన్ని మతాలు సమానమనే భావనతో సమాజంలో ఐక్యత,సామరస్యం కొనసాగాలని ఆకాంక్షించారు.అనంతరం చర్చ్ కమిటీ సభ్యులు నన్నపునేని నరేందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బాబు ను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**




వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాబు కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన ను గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పూర్తయిన డివిజన్ల డిలిమిటేషన్

» శేరిలింగంపల్లి లో...
» మాదాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లు
» శేరిలింగంపల్లిలో 18 డివిజన్లో ఫైనల్ నోటిఫికేషన్






**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధిహైదరాబాద్ /**

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ డివిజన్ల డీలీమీటేషన్ ఫైనల్ నోటిఫికేషన్ అధికారులు విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12 కు పెంచి.. 30 సర్కిళ్లను 60 సర్కిల్ గా చేశారు. మొత్తం జిహెచ్ఎంసి పరిధిలో 300 డివిజన్లతో నోటిఫికేషన్ విడుదల చేశారు. కొత్తగా విడుదల చేసిన నోటిఫికేషన్ లో ప్రస్తుతం ఉన్న శేరిలింగంపల్లి జంట సర్కిళ్లను 3 సర్కిళ్లకు పెంచారు. గతంలో శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు ఉండగా, ప్రస్తుతం శేరిలింగంపల్లి, మియాపూర్, మాదాపూర్ సర్కిళ్లుగా విభజించారు. మియాపూర్ సర్కిల్ పరిధిలో ఆఫీస్ పెట్, మదీనాగూడ ,చందానగర్, దీప్తి శ్రీనగర్ ,మియాపూర్, మక్త మహబూబ్పేట్ డివిజన్లను చేర్చారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గచ్చిబౌలి, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, మజీద్ బండ, శ్రీరామ్ నగర్, కొండాపూర్ డివిజన్లను చేర్చారు. అంజయ్య నగర్, హైటెక్ సిటీ, మాదాపూర్ ,ఇజ్జాత్ నగర్, మాతృశ్రీ నగర్, మయూరి నగర్ లతో కొత్తగా మాదాపూర్ సర్కిల్ ను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న రెండు సర్కిళ్లు ఒకే జోన్ కింద ఉండగా.. ప్రస్తుతం ఏర్పాటుచేసిన మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లను శేరిలింగంపల్లి జోన్ పరిధిలో.. మాదాపూర్ సర్కిల్ ను కూకట్పల్లి జోన్ పరిధిలో చేర్చారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రూ. 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ భవనానికి స్థలం బహుకరించిన వారిని ఎమ్మెల్యే నాగరాజుని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామా పంచాయతీ భవాన ప్రహరీ గోడ తదితర వాటికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తా అలాగే గ్రామంలో బడి, గుడి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా.. మీ అందరికీ తెలుసు వర్ధన్నపేటలో రూ. 200 కోట్లతోని ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్ అంటే ప్రపంచంతో తలబడేంత ఇంటర్నేషనల్ అంగులతో త్వరలోనే పాఠశాల నిర్మాణం కాబోతుందన్నారు. త్వరలోనే మనకు మామునూరు ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభమవ్వబోతున్నాయి ఇక్కడి నుంచి దేశ విదేశాలకు విమాన సర్వీసులు నడవనున్నది చుట్టుపక్కల ఉన్న మన స్థలం రేట్లు ఒక మూడు ఇంతలా నాలుగింతలు పెరిగిపోతుంది అన్ని ఇంటర్నేషనల్ కాబట్టి మన భూములను కాపాడుకోండి మీరు పరిరక్షించుకోండి తప్పనిసరిగా వాటి రేట్లు అంతకంటే కన్నతల్లి కంటే కన్న కొడుకు కంటే కూడా ఎక్కువ సంపాదించి పెడితే కాబట్టి భూమిలో ఉన్న మన సోదరులు రైతు సోదరులు జాగ్రత్తగా చూసుకోండి సమస్యలను కూడా అతి త్వరలోనే రైతులకు దగ్గరుండి చేపించే బాధ్యత కూడా తీసుకుంటాడు. కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలని సదు దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీటవేస్తూ వడ్డీలేని రుణాలు, సోలార్ పవర్, క్యాంటీన్, ఆర్టీసీ బస్సులకు ఓనర్లు చేస్తూ అరేయ్ మీ ఊరికి కూడా ఒక బస్సు ట్రిక్ వచ్చే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తాన్నారు. నందనం నుంచి జగ్గయ్య గూడెం వరకు ఒక కోటి లక్షల రూపాయలు నిధులతో రోడ్డు మంజూరు అయిందన్నారు స్మశాన వాటికి కూడా నిధులు మంజూరు చేసామన్నారు. గత ప్రభుత్వం అప్పులకు తెలంగాణను వచ్చినా కూడా ఒక్కొక్కటిగా ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి ఏర్పాటు చేస్తే ముందుకు వెళితే నా వంతు సహాయ సహకారాలు అందించడానికి మీరు సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గ్రామంలో ఇటీవల ఎంబిబిఎస్ సీట్లు సంపాదించిన విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జెట్టబోయిన రాజు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, సర్పంచ్ లు శంకర్ రెడ్డి, స్వాతి, దేవికరెడ్డి, తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## అయోధ్య పురం గ్రామంలో భూములు కోల్పోయిన స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి




» 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**

అయోధ్య పురం గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే వాగన్ వర్క్ షాప్ లో.. వాగన్ వర్క్ షాప్ నిర్మాణంలో భాగంగా.., ఇటీవల భూములు కోల్పోయిన అయోధ్య పురం గ్రామ వాసులకు (స్థానికులకే) ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, వ్యాగన్ మేనేజ్మెంట్ ను, ప్రజా ప్రతినిధులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో కోరారు. కాజీపేట మండల ప్రజలకు ముఖ్యంగా కాజీపేట పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా మనందరికీ తెలిసిన విషయమే కాజీపేట మండలంలోని అయోధ్య పురం గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే వాగన్ వర్క్ షాప్ లో అభివృద్ధి కోసం భూమిని నష్టపోయిన అయోధ్య పురం రైతు కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని స్థానికులకు 70% స్థానిక యువకులకు ఉపాధి అవకాశం ఇప్పించాలని పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నామని, ఈ అంశంపై స్థానిక శాసనసభ్యులకు, ఎంపీలకు, జిల్లా మంత్రులకు, ఇన్చార్జ్ మంత్రులకు, రైల్వే పెద్దలకు, రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని, అదే విధంగా వరంగల్ ఎంపీకి ప్రత్యేకంగా ఈ సమస్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తాలని కోరారు. కాజీపేట ని డివిజన్ గా ఏర్పాటు చేయాలని సి ఆర్ యు కంట్రోల్ యూనిట్ లను వేరే ప్రదేశాలకు తరలించకుండా యధావిధి ఉన్న చోట్లనే పనిచేసినట్టుగా చూడాలని, అలాగే 'కాజీపేట బస్ స్టేషన్ స్థలం" సేకరణ కోసం దృష్టి పెట్టాలని, అలాగే 47 వ డివిజన్ బూడిది గడ్డ, బోడగుట్ట ప్రజల ఇబ్బందులను తొలగించాలని, బోడగుట్టకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బూడిది గడ్డ భారీ వర్షాలు వస్తే చాలు మొత్తం బూడిది గడ్డ వర్షపు నీటితో నిండిపోతుందని, ఈ సమస్య తీర్చాలంటే బూడిది గడ్డ ఈఎల్ఎస్ షెడ్డు వద్ద ఉన్న అండర్ ట్రాక్ డ్రైనేజ్ సిస్టం ను కొత్తగా నిర్మిస్తే ఈ సమస్య తొలగిపోతుందని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నని, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని వేడుకుంటున్నానని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి వల్లపురెడ్డి రామ్ రెడ్డి పరామర్శ

» రూ.5వేల సాయం అందజేత

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**





ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మహమ్మద్ షాన్మీయ బుధవారం మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న నారాయణగిరి అభివృద్ధి ప్రధాత వల్లపురెడ్డి రామ్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సారజీ కుమార్, కేశిరెడ్డి రంజిత్ రెడ్డి, బండి బిక్షపతి, ఏషాబోయిన మహేష్, మజ్జిగ సంపత్, మహమ్మద్ అంకుస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు 4వా వార్డ్ మెంబర్ గంటే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇందిరానగర్ శ్రీ సాయి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 25**



హై సభ్యుల ఆర్థిక అవసరాలకు సొసైటీ సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు న్యూ ఇందిరానగర్ శ్రీ సాయి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్యక్షుడు క్యాసా రవికుమార్ తెలిపారు. న్యూ ఇందిరానగర్ శ్రీ సాయి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా భోగ స్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ గా పాక స్వామి, ఆధ్యక్షుడిగా కె.రవికుమార్, ఉపాధ్యక్షులుగా మేకల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పి.రమేశ్, కోశాధికారిగా ఆంధ్రపు దేవరాజ్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు క్యాసా రవికుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టాల వినోద్ కుమార్ చారి, వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు (చారి), భోగ వెంకటయ్య, అంబాదాస్, సురేశ్, సుకేశ్, రాములు, కనకయ్య, నర్సింహ్మా, రిషి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లె ఆదర్శం కావాలి

» సర్పంచి స్వగ్రామంలోనే ఉండాలి
» గ్రామసభకు జవాబుదారి
» గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధుల కరదీపికలో దిశానిర్దేశం

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**

గ్రామ పంచాయతీ... ప్రజలకు అత్యంత చేరువుగా ఉండే వ్యవస్థ. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, సుపరిపాలన కోసం అవసరమైన ప్రణాళికల తయారీ, వాటి అమలుకు పంచాయతీలు కృషి చేయాలి. ఇటీవలే గ్రామాల్లో నూతన పాలక వర్గాలు కొలువుతీరాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని గ్రామీణాభివృద్ధి సంస్థ(టీజీఐఆర్డీ) కరదీపిక రూపొందించింది. సర్పంచులు, ఉప సర్పంచులు, పౌరుల బాధ్యతలను గుర్తుచేసిన ఈ కరదీపికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారు. అందులో ఏం ఉందంటే...

## ఉప సర్పంచి, వార్డు సభ్యుల విధులు

సర్పంచి 15 రోజులు గ్రామ పంచాయతీ పరిధి దాటి వెళ్లినప్పుడు, సస్పెన్షన్‌లో ఉన్నప్పుడు ఆ బాధ్యతలను ఉప సర్పంచి నిర్వహిస్తారు. సర్పంచి పదవి ఖాళీ అయిన సందర్భంలో.. మళ్లీ ఎన్నికలు జరిగే వరకు తాత్కాలిక సర్పంచిగా ఉంటారు. గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై ఖర్చు చేసే చెక్కులపై సర్పంచితో కలిసి ఉమ్మడిగా సంతకం చేస్తారు. పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలను ప్రవేశపెట్టడానికి వార్డు సభ్యులకు అధికారం ఉంటుంది. గ్రామ పంచాయతీ రికార్డులను వారు పరిశీలించవచ్చు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే, తమ హోదాను దుర్వినియోగం చేస్తే... కలెక్టర్ వార్డు సభ్యులను ఆరు నెలలపాటు సస్పెండ్ చేయవచ్చు. ఈ సస్పెన్షన్‌ను కమిషనర్ మరో ఆరు నెలలు పొడిగించవచ్చు. సర్పంచి, ఉప సర్పంచి ఇద్దరూ పదిహేను రోజుల కంటే ఎక్కువ సమయం పంచాయతీ పరిధిలో అందుబాటులో లేని పరిస్థితుల్లో ఒక వార్డు సభ్యునికి సర్పంచి అధికారాన్ని జిల్లా కలెక్టర్ ఇస్తారు.

**» పంచాయతీ కార్యదర్శులు గ్రామసభ సమావేశాలు నిర్వహించడం, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, రికార్డులు, ఎకౌంట్ల నిర్వహణ, తీర్మానాల అమలు, విషయ సేకరణ తదితర విధులు నిర్వర్తించాలి.**

చట్టంలోని 52(1) సెక్షన్ పంచాయతీల ప్రధాన విధులను నిర్వచించింది. 100% మరుగుదొడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు, చెత్త నిర్వహణ. ప్రతి ఇంటి ప్రాంగణంలో కనీసం ఆరు మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, వీధి దీపాల నిర్వహణ, విద్యుత్తు బిల్లుల సక్రమ చెల్లింపు, ఆస్తి పన్నులు, ఇతర ఆదాయాల వసూలు, జనన, మరణాలు, వివాహాల నమోదు.. పన్నులు, ఇతర ఆదాయాల సేకరణ, పంచాయతీకి సంబంధించిన ఆస్తుల (రోడ్లు, భవనాలు, శ్మశాన వాటికలు మొదలైనవి) నిర్వహణ, సంరక్షణ, గ్రామంలో లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతుల మంజూరు, ప్రజల ఉపయోగం కోసం సామూహిక మరుగుదొడ్లను నిర్మించడం, నిర్వహించడం.. విద్యుత్తు సరఫరా వ్యవస్థను నిర్మించడంతో పాటు, దానిసక్రమ నిర్వహణ, పునరుత్పాదక ఇంధన వ్యవస్థ ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు, బాల్య వివాహాలు, వరకట్నం లాంటి సామాజిక దురాచారాలపై ప్రజల్లో అవగాహన. వృద్ధులు, దివ్యాంగులు, అనాథల క్షేమం కోసం చర్యలు పంచాయతీల ప్రధాన బాధ్యత.

**» పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, వయోవృద్ధులు, దాతలు, గ్రామ సంఘాల అధ్యక్షులుగా ఎన్నికైన వారు గ్రామ పంచాయతీలో ఓటు హక్కు లేకుండా కోఆప్షన్ సభ్యులుగా ఉండవచ్చు.**

గ్రామసభలు: గ్రామంలో ఓటు హక్కుగల వారంతా గ్రామసభ సభ్యులే. రెండు నెలలకు ఒకసారి చొప్పున ఏడాదిలో ఆరుసార్లు గ్రామసభలు జరగాలి. నిర్ణయాలు తీసుకునేందుకు కోరం ఉండాలి. వార్షిక ఆడిట్ నివేదిక, గ్రామ నిర్వహణ నివేదికలు గ్రామసభకు సమర్పించాలి. గ్రామసభ 24 అంశాలను సమీక్షిస్తుంది.

**» స్థాయీ సంఘాలు: గ్రామపంచాయతీలో నాలుగు స్థాయీ సంఘాలు(స్టాండింగ్ కమిటీలు) ఉంటాయి. పారిశుద్ధ్యం, వీధిదీపాలు, మొక్కల పెంపకం, ఇతర పనులను సమీక్షిస్తాయి. ఆయా విభాగాలలో నిపుణులను సంఘాల్లో సభ్యులుగా చేర్చుకోవచ్చు.**

**సర్పంచి బాధ్యతలు**

సర్పంచి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామంలోనే ఉండాలి. అప్పుడే గ్రామ పంచాయతీ సమర్థంగా పనిచేస్తుంది. గ్రామపాలనపై ఆయనకు పర్యవేక్షణ ఉంటుంది. పనుల విషయంలో పంచాయతీ తీర్మానాలకు లోబడి విధులు నిర్వహించాలి. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించి..అందుకనుగుణంగా కార్యక్రమాలను అమలు చేయాలి. గ్రామసభలను నిర్ణీత కాలవ్యవధిలో నిర్వహించాలి. పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చూడాలి. పంచాయతీ కార్యదర్శి విధులను పర్యవేక్షించాలి. ప్రభుత్వం ఆయా సమయాల్లో నిర్దేశించిన పరిమితి మేరకు సంచిత(కాంటింజెన్సీ) నిధి నుంచి ఖర్చులకు అనుమతివ్వాలి. ప్రతి ఏటా (ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో) నాటిన మొక్కలలో కనీసం 85% బతికి ఉండేలా చూడాలి.

దారితప్పితే వేటు: సర్పంచి తన అధికారాలు, గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినప్పుడు, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు, గ్రామసభలు నిర్వహించనప్పుడు, పంచాయతీ ఖాతాలను చట్టప్రకారం ఆడిట్ చేయించడంలో విఫలమైనప్పుడు, తన విధులను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నప్పుడు, అసమర్థతతో పంచాయతీ కార్యకలాపాలు, గ్రామాభివృద్ధిని కుంటుపరుస్తున్నప్పుడు... సర్పంచులను తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉంటుంది. తొలగించే ముందు నోటీసు ఇస్తారు. తొలగించిన తర్వాత ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులవుతారు. నెల రోజుల్లోపు గ్రామ పంచాయతీ ట్రైబ్యునల్‌లో సర్పంచి అప్పీలు చేసుకోవచ్చు.

# వీర యోధురాలు పద్మకు లాల్ సలామ్.

**ప్రియమైన కామ్రేడ్స్,**

మావోయిస్టు పార్టీ సీనియర్ సభ్యురాలు అయిన పద్మక్క ఈ రోజు మనల్ని విడిచిపెట్టారు. పద్మ (పద్మక్క) తన యవ్వనం నుండి పీపుల్స్ వార్ మావోయిస్టు పార్టీ సభ్యురాలుగా నేటి వరకు సమాజంలో విప్లవాత్మక పరివర్తన ప్రక్రియలో నిరంతరం పాల్గొంటోంది. జననాట్యమండలి నాయకుడు నల్గొండ పీపుల్స్ వార్ జిల్లా కార్యదర్శిగా దక్షిణ తెలంగాణ రీజినల్ కమిటీ మెంబర్గా పని చేసిన దివాకర్ చెల్లెలు కూడా. దండకారణ్య సిఓబి సీనియర్ రాష్ట్ర కమిటీ మెంబర్ అయిన దసూర్ దాదా అలియాస్ కార్తీక్ దాదా మచిలీపట్నం మోహన్ రావు గత సంవత్సరం ఆపరేషన్ ఖగార్ దాడిలో అమరుడైన దసూర్ దాదా సహచరి కూడా. కామ్రేడ్ పద్మ తన అన్న దివాకర్ తో పాటుగా విప్లవ రాజకీయాలకు ఆకర్షితరాలై మహిళా ఉద్యమానికి బాటలు వేసింది. పీపుల్స్ వార్ పార్టీ మహిళా పర్స్పెక్టివ్ తేవడానికి దేశవ్యాప్తంగా పనిచేస్తున్న కొంతమంది మహిళలను డెలిగేటుగా ఏర్పాటు చేసి న సమావేశంలో కామ్రేడ్ పద్మ ఒక సభ్యురాలు. తను ఉద్యమ జీవితంలో లీగల్, రహస్య పని విధానాన్ని సమన్వయం చేసుకుంటూ ఉద్యమాలను సమన్వయం చేసేది. బయట పని చేసే పరిస్థితి లేకపోవడం వలన పార్టీ తనకు ఇచ్చిన రహస్య పని విధానాన్ని బాధ్యతలను భర్త సహచర్యాన్ని అర్థం చేసుకొని పార్టీ లైన్ కు అనుగుణంగా ప్లాను చేసుకొని నిర్వహించేది. పార్టీ అప్పజెప్పిన బాధ్యతలో భాగంగా



కర్ణాటక రాష్ట్ర కమిటీ కింద పనిచేస్తున్న క్రమంలో ఆ రాష్ట్ర పార్టీలో వచ్చిన చీలికలో భాగంగా తను చీలిక వర్గం వైపు పోయినది. కొద్ది కాలంలోనే చీలిక వర్గం కొనసాగుస్తున్న కార్యాచరణ తనకు నచ్చకపోవడం వలన మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం తో మాట్లాడి దండ కారణ్య ఉద్యమంలో పనిచేసినది. తను అనారోగ్య కారణాల రీత్యా పార్టీ పెట్టిన రహస్య ప్రాంతంలో ఉంటూనే చేతనైనంత మేరకు ప్రజల కొరకు పని చేస్తున్నటువంటి సహచరులకు వీలైనటువంటి పద్ధతులలో సహాయపడేది. పార్టీలో సీనియర్ మెంబర్గా తన నిర్వర్తించినటువంటి బాధ్యత సేవలు మరువలేనటువంటివి .గత సంవత్సరం తన భర్త కేంద్ర ప్రభుత్వ ఖగార్ దాడిలో అమరుడు అయినాడు అని తెలిసి, భౌతిక గాయాన్ని తెచ్చుకోవడానికి రాజ్యం బెదిరింపులను లెక్కచేయకుండా ఆర్థికంగా చాలా బలహీనంగా అనారోగ్యం తీవ్రమైన దాడి చేస్తున్నప్పటికీ ఎంతో మనోవేదనకు గురై, కొంతమంది సహచరులు సహకరించడం వలన తన కూతురును పంపించి నప్పటికి అనారోగ్యం వలన తను రాలేకపోయి ఎంతో బాధను ఓ ర్చుకున్న సహనశీలి. క్రమశిక్షణకు మారుపేరుగా కాలానికి అనుగుణంగా తను మారుకుంటూ వీలైనంత మేరకు తను నమ్ముకున్న పార్టీ సిద్ధాంతాన్ని ప్రజలకు చేరే విధంగా కృషి చేసిన కామ్రేడ్ పద్మ గత మూడు సంవత్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ గత రాత్రి 9 గంటలకు అమరురాలు అయినది. ముఖ్యంగా, కర్ణాటకలో 'భూమి వసతి పోరాట సమితి' కమిటీ యొక్క పనిని సమన్వయం చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె గత మూడేళ్లుగా క్యాన్సర్ తో పోరాడుతున్నారు.

ఎంతో జీవితానుభవం పొందిన మొండి పట్టుదలగల వ్యక్తి ఈరోజు ప్రజల మధ్యన లేకపోవడం బాధాకరమైన విషయం . కామ్రేడ్ పద్మ జీవితంఆదర్శవంతమైనది. కామ్రేడ్ పద్మ మరణం ప్రజలకు ఉద్యమకారులకు తీవ్ర నష్టదాయకమే. కామ్రేడ్ పద్మ కు జోహార్లు జోహార్లు....

# తెలంగాణ -మహారాష్ట్ర సరిహద్దులో రోడ్డు ప్రమాదం!

**- ప్రమాదంలో నలుగురు కాగజ్ నగర్ మహిళల మృతి!**



**తెలుగు వెలుగు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 25, 2025)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఒక కుటుంబం మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణానికి వైద్యం నిమిత్తం వెళ్లి వస్తుండగా బుధవారం అర్ధరాత్రి దాటాక, దేవాడ గ్రామ శివారుసమీపంలోని వంతెన పైనుండి వారు ప్రయాణిస్తున్న కారు కింద పడగా ముగ్గురు మహిళలు ఒక బాలిక ప్రమాద స్థలంలోనే చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన వారు కాగజ్నగర్ పట్టణానికి చెందిన మహిళలు అని సమాచారం.కగజ్ నగర్ పట్టణం, నిజాముద్దీన్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న జాకీర్ తన భార్య,సల్మా బేగం, కూతురు శబ్రీమ్, 14, వార్డుకు చెందిన వారి బంధువులు ఇద్దరు మహిళలు ఆఫ్జా బేగం, సహార లు ఈ ప్రమాదం మృతి చెందినట్లు జాకీర్ తెలిపారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని చంద్రపూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్రం కార్యాలయ ప్రారంభోత్సవం

**హైదరాబాద్ ,తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 25:**

భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్రం కార్యాలయం దత్తోపంత్ ఠెంగ్డి భవన్ తేదీ 25 డిసెంబర్ 2025 నాడు ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ మాననీయ దత్తాత్రేయ హొసబాలే ప్రారంభించారు. ఆర్టీసీ కల్యాణ మండపంలో నూతన రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కార్మికులను సదస్సు జరిగింది. ఈ సభకు తెలంగాణ బి ఎం ఎస్ అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు ఈ సభలో ఆర్ఎస్ఎస్ కార్యకారిణి సదస్సులు శ్రీ బాగయ్య గారు, బి ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు హిరణమై పాండ్యా గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర హింతే గారు, ఉపాధ్యక్షులు సుంకరి మల్లేశం, సంఘటన కార్యదర్శి బి సురేంద్రన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామ్ రెడ్డి, పూర్వజాతీయ ప్రధాన కార్యదర్శి కే లక్ష్మారెడ్డి, జాతీయ నాయకులు సురేంద్ర పాండే, దినేష్ మిశ్రా సాజీ నారాయణ్, రవిశంకర్ అల్లూరి, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు

ముఖ్యఅతిథి ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ శ్రీ దత్తాత్రేయ హొసబలె వాసు ఉపన్యాసం ముఖ్యాంశాలు:

తెలంగాణ లో ఉన్న %దీమీ% కార్యకర్తలు వాళ్ళ ప్రయత్నం కష్టం నిరంతర కృషి యోగదానం తో నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేసుకున్నారు. దీనికి అందరికీ శుభ




అభివందనాలు. కార్యాలయం అంటే కార్యానికి ఆలయం. మనం కార్యక్రమ క్షేత్రంలో ముందర ఉండే కార్యకర్తలు చేస్తున్న పని అలాగే బిఎంఎస్ దేశహితం, కర్మగారహితం, కార్మికహితం అనుసరించి చేస్తున్నది. భారతీయ మజ్దూర్ సంఘంలోని అన్ని రకాల కార్మికులు ఉన్నారు. మజ్దూర్ సంఘ్ సిద్ధాంత కూడా విశేషమైనది. ప్రతి కార్యకర్త దేశహితం కొరకు పని చేస్తుంటారు. మన ఆలోచన ప్రపంచ కార్మిక లోకం స్వీకరించింది. బిఎంఎస్ సంస్థాపకులు దత్తోపంత్ ఠెంగ్డి పర్యటనలో రేడియోలో మా.ట్లాడారు. రాజనీతికి అతీతంగా కార్మిక సంఘం ఉండాలని దేశీయుతం గురించి పని చేయాలని యాజమాన్యం కార్మికులు ఒక కుటుంబం భావనలో పని చయాలని అన్నారు. చైనా కార్మిక సంఘాలు కూడా దానిని స్వీకరించడానికి ముందుకు వచ్చాయి.

బి ఎం ఎస్ భవనం ఇటుక సిమెంటుతో కాదు కార్యకర్తల శ్రమ బుద్ధి త్యాగం ఆలోచనతో పెరిగింది. కార్య క్షేత్రంలో కార్యం పెరుగుతుంది అంటే దానికి కార్యాలయం కూడా అవసరం ఒక భాగం. మజ్దూర్ సంఘంలో స్వదేశీ, ఆర్థిక, పర్యావరణం కూడా ఒక భాగం. అధ్యయనం శిక్షణ అవసరం దీనికి కార్యాలయం కూడా కేంద్రం అవుతుంది. బి.ఎం.ఎస్ నినాదం త్యాగం తపస్సు బలిదానం. ఈరోజు అటల్ బిహారీ వాజ్పేయి గారితో పాటు స్వాతంత్ర సమరయోధులు మదన్ మోహన్ మాలవియా జయంతి. వారు ఆర్థిక స్వావలంబన, స్వదేశీ విచారధార కలవారు. వారు అత్యంత సాధారణ జీవితం గడిపారు. వారు వారి గురించి సంపాదించుకోలేదు, సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు పంచారు. బి ఎం ఎస్ సంస్థాపకులు పేరును నూతన కార్యాలయానికి పెట్టాము. అయితే వారు కూడా స్వదేశీ పర్యావరణం బడుగు వర్గాల కొరకు పోరాటం చేశారు కార్మికులు సంక్షేమం కొరకు తమ జీవనాన్ని త్యాగం చేశారు కార్మికులకు ప్రపంచాన్ని ఏకం చేయాలని అన్నారు మనం కేవలం కోర్కెల సాధన కొరకు మాత్రమే సంఘం పెట్టుకోము. మనం ఆర్థిక వికాసం దేశ సంక్షేమం కొరకు పనిచేస్తాం కేవలం కార్యాలయ నిర్మాణం మాత్రమే కాదు కార్యకర్త సమయం ఇచ్చి పని చేయాలి, మనసు పెద్దగా ఉండాలి, సమర్పణ బావం నిస్వార్థ సేవ ఉండాలి ఆ దిశలో మనం అందరం నిరంతరం కార్యరంగంలో పని చేయాలి భవనం ఎన్ని అంతస్తులు ఉన్నదనేది ముఖ్యం కాదు మన హృదయం మన సంస్థ కొరకు ఎంత విశాలంగా ఉందనేది అవసరం.. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి అభినందనలు.

ఈ కార్యక్రమం ముందు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని జవహర్ నగర్ సీట్ నెంబర్ 9 లో విశ్వకర్మ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో బి ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబాలే గారు, జాతీయ అధ్యక్షులు హిరణమయి పాండ్యా గారు, ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమటే గారు, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ గారు, మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు కార్యాలయ భవనం ప్రారంభించారు.

# విద్యుతఘాతం తో వలస కూలీ దుర్మరణం?

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(డిసెంబరు 25,2025)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి మండలం లో ఉపాధి కోసం మహారాష్ట్ర నుండి వలస వచ్చిన కూలీ విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మహరాష్ట్రలోని రాజుర తాలుకా, కొణత్పూర్ గ్రామానికి చెందిన గౌరవ్ తులసిరాం నికోడే (22) బుదవారం రోజున భవన నిర్మాణ పనుల నిమిత్తం వాంకిడి,మండలం గోయగాం కు వచ్చాడు. మడవి వాసు కు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్లాబ్ వేస్తుండగా,సమీపంలో విద్యుత్ తీగలు ఉన్నాయి.స్లాబ్ నిర్మాణ సమయం లో ఇనుప పైప్ విద్యుత్ తిగలకు తగలడంతో విద్యుతాఘాతానికి గురైనాడు.వెంటనే అతడిని వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే అతడుమరణించారని వైద్యులు తెలిపారు.వాంకిడి ఆసుపత్రిలో చికిత్స ఆలస్యం కావడం తోనే ,వైద్యం అందించంచడంలో నిర్లక్యం కారణంగానే గౌరవ్ మరణించాడని కుటుంబ సభ్యులు,బంధువులు ఆరోపిస్తున్నారు.సమయానికి వైద్యం అందలేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది నిర్లక్షం కారణంగా నిండు ప్రాణం బలైంది.

# కంధమల్ జిల్లాలో ఎన్కౌంటర్ ఇద్దరు నక్సలైట్ల మృతి

**ఒడిశా తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 25:**

ఒడిశా స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (SOG) సిబ్బందికి, నక్సలైట్లకు మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది.కంధమల్ జిల్లాలోని బెల్ఘర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని గుమ్మా అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.శోధన ఆపరేషన్ సందర్భంగా, SOG సిబ్బంది ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.మరణించిన నక్సలైట్లను సుక్మా నివాసి ACM బారి అలియాస్ రాకేష్ రాయ్‌గడగా గుర్తించారు.రెండవ నక్సలైట్‌ను బీజాపూర్ నివాసి అమృత్ ప్లాటూన్ సభ్యుడు, సప్లై దళ్ సభ్యుడుగా గుర్తించారు.శోధన సమయంలో ఒక రివాల్వర్, .303 రైఫిల్, ఒక వాకీ-టాకీ మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# చైనీస్ మాంజా తయారీ - వినియోగం చట్టరీత్యా కఠిన చర్యలు!

– ఎస్పీ, నితిక పంత్.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 25, 2025)** చైనీస్ మాంజా నైలాన్/సింథటిక్ దారంతో, గాజుపొడి పూతతో తయారై ఉండటంవల్ల అత్యంత ప్రాణాంతకమని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళు తున్నప్పుడు ఈ దారం మెడకు లేదా ముఖానికి తగిలితే తీవ్రమైన గాయాలు, రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందన్నారు. దారం చాలా సన్నగా ఉండటంతో గాలిలో వేలాడుతున్నట్టు కనిపించదని పేర్కొన్నారు.

వాహనదారులు పూర్తి ముఖాన్ని కవర్ చేసే విండ్ షీల్డ్ ఉన్న హెల్మెట్ ధరించాలని, ఫ్లైఓవర్లు గాలిపటాలు ఎక్కువగా ఎగిరే ప్రాంతాల్లో వేగం తగ్గించాలని సూచించారు. చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరమని, పర్యావరణ పరిరక్షణ చట్టం మరియు భారతీయ న్యాయసంహిత కింద భారీ జరిమానాతో పాటు ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మాంజా అమ్మకం లేదా రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు నేరుగా లేదా డయాల్ ద్వారా 100 తెలియజేయాలని ప్రజలను కోరారు.

# యూనివర్సిటీ ఉద్యోగాలకు అభ్యర్థుల మాల్ ప్రాక్టీస్ ఇద్దరు అరెస్ట్

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘటన రిజిస్ట్రర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుకు నిర్వహించిన నాన్-టీచింగ్ రిక్రూట్‌మెంట్ పరీక్షలో ఇద్దరు అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్టు గచ్చిబౌలిలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ డాక్టర్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు చేసినట్టు గచ్చిబౌలి సీఐ బాలరాజు తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, మైక్రోఫోన్లు, బ్లూటూత్ ఇయర్‌ఫోన్లు వంటి నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను కలిగి ఉన్నారని, పరీక్ష రాసేటప్పుడు వీటిని ఉపయోగించారని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా, నిందితులపై కేసు నమోదు చేశారు. హర్యానాకు చెందిన అనిల్ కుమార్, సతీష్ ఇద్దరిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచారు. వారిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. తదుపరి దర్యాప్తు జరుగుతోందని సీఐ తెలిపారు.

# హైదరాబాద్‌లో 8న జాతీయ సైన్స్ సదస్సు

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 25, 2025**
‘ఈనాడు’తో కలిసి అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ సంస్థ నిర్వహణ అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్(ఏఎస్‌టీసీ) అనే సంస్థ ‘ఈనాడు’తో కలిసి జనవరి 8న హైదరాబాద్‌లో జాతీయ సదస్సు నిర్వహించనుంది. ‘శాస్త్ర విజ్ఞానాన్ని ప్రయోగశాల నుంచి సమాజంలోకి తీసుకెళ్లడంలో సమాచార పాత్ర–వికసిత్ భారత్ 2047 నిర్మాణం’ ఇతివృత్తంగా బి.ఎం.బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో ఈ సదస్సు జరగనుంది. శాస్త్రీయ జ్ఞానం సమాజంపై ప్రభావం చూపేలా, జాతీయ అభివృద్ధికి దోహదపడేలా సైన్స్ ఉపాధ్యాయులు, పరిశోధకులు, కమ్యూనికేటర్లు, విద్యార్థులు, విద్యారంగ ప్రముఖుల పాత్రను బలోపేతం చేయడం... సదస్సు నిర్వహణ ప్రధాన లక్ష్యం. ఇందులో శాస్త్ర, సాంకేతికతలో ఇటీవలి పురోగతిపై నిపుణుల చర్చలుంటాయి. ముఖ్యంగా రక్షణ, అంతరిక్షం, ఆరోగ్య, పోషకాహార రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు. పబ్లిక్ సైన్స్ కమ్యూనికేషన్‌కు సంబంధించి ‘డిస్కవరీ టు డైలాగ్: రీఇమాజినింగ్ సైన్స్ కమ్యూనికేషన్ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్’ అంశంపై చర్చాగోష్ఠి ఉంటుంది. జాతీయ సదస్సు ద్వారా సైన్స్ ఉపాధ్యాయులను పరిశోధకులు, కమ్యూనికేటర్లతో సమ్మిళితం చేసి ల్యాబొరేటరీల నుంచి సమాజంలోకి సైన్స్‌ను తీసుకురావాలనేది తమ లక్ష్యమని ఏఎస్‌టీసీ కార్యదర్శి సి.ఎల్.నరసింహారావు తెలిపారు. సదస్సులో పాల్గొనేందుకు ఇద్దరేసి సైన్స్ ఉపాధ్యాయులను నామినేట్ చేయాలని విద్యాసంస్థల అధిపతులు, ప్రిన్సిపాళ్లను ఆయన కోరారు. డిసెంబరు 31లోగా తమ నామినేషన్లను astc.academy@gmail.com మెయిల్‌కు పంపాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# రైతు భరోసాలో కీలక మార్పులు.. సీఎం రేవంత్ నిర్ణయం!



**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**
తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలులో కీలక మార్పులకు సిద్ధమవుతోంది. ఈ పథకంపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఇకపై నిజంగా సాగు చేసే రైతులకే రైతు భరోసా నిధులు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాగుకు అనుకూలంగా లేని భూములకు, గతంలో మాదిరిగా పెట్టుబడి సాయం ఇవ్వడం సాధ్యం కాదని సీఎం రేవంత్ వెల్లడించారు. వ్యవసాయం చేయని వారు, బీడు భూములు, కొండలు, గుట్టలు ఉన్న భూముల పేరుతో కూడా గతంలో నిధులు పొందిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితులకు ఇకపై అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు పథకం ద్వారా రైతులకు ఎకరాకు రెండు సీజన్లకు మొదట రూ.8 వేలు, ఆ తర్వాత రూ.10 వేలు వరకు పెట్టుబడి సాయం అందించారు. అయితే, ఈ పథకంలో అనర్హులు కూడా లబ్ధి పొందుతున్నారన్న విమర్శలు తీవ్రంగా వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధును రైతు భరోసా పథకంగా మార్చి, ఎకరాకు పెట్టుబడి సాయాన్ని రూ.6 వేలుగా నిర్ణయించింది. అయినప్పటికీ, అర్హత లేని భూములకు కూడా నిధులు వెళ్తున్నాయని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఇకపై సాగు జరుగుతున్న భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింపజేయాలని ప్రభుత్వం తుది నిర్ణయానికి వచ్చినట్లు సీఎం రేవంత్ తెలిపారు.

# భూ భారతి.. ఇక ఆల్ రౌండర్!

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 25, 2025**
పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న పోర్టల్ ఒకేచోట రిజిస్ట్రేషన్లు, సర్వే, రెవెన్యూ శాఖల సమాచారం సాగుభూమికి సంబంధించి.. వ్యవసాయేతర అవసరాలకు అనుమతి పొందకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ వద్ద రిజిస్ట్రేషన్‌కు వెళ్తే ఇక విషయం ఇట్టే తెలిసిపోతుంది. మనకు ఏదైనా భూ సర్వే అవసరమైతే ఆ సమాచారం ఆన్‌లైన్‌లోనే ఇక పొందడానికి మార్గం ఉంటుంది. నక్షా, సర్వే పటాలు అందుబాటులోకి రానున్నాయి... ఇలా స్టాంపులు రిజిస్ట్రేషన్లశాఖ, భూమి కొలతల దస్త్రాల నిర్వహణశాఖ, రెవెన్యూశాఖలకు సంబంధించిన సమాచారం పొందడం ఇక సులువు కానుంది. ఈ మూడు సేవలకు మూడు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న విధానానికి ఇక అడ్డుకట్ట పడనుంది. జనవరి నుంచి రెవెన్యూశాఖ అందుబాటులోకి తీసుకురానున్న పూర్తిస్థాయి ‘భూ భారతి’ పోర్టల్ ఇక బహుళ ప్రయోజనకారిగా మారనుంది. దీనికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే దాదాపు కొలిక్కి వచ్చింది. కొన్నిరోజులు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు సమాచారం. ఇప్పుడున్న భూ భారతి పోర్టల్‌లో కేవలం సాగుభూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు మాత్రమే వెసులుబాటు ఉంది. పూర్తిస్థాయిలో అందుబాటులోకివస్తే మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.

పూర్తిస్థాయి పోర్టల్‌తో ఇంతవరకు వేర్వేరుగా అమలవుతున్న భూములకు సంబంధించిన అన్నిసేవలు ఒకే వేదికపై లభ్యమవుతాయి.

ఏదైనా సర్వే పటం కావాలంటే భూమి కొలతలు, భూ దస్త్రాల నిర్వహణశాఖకు దరఖాస్తు చేసుకునే పని ఉండదు. నేరుగా భూ భారతి పోర్టల్‌ను ఆశ్రయించవచ్చు.

భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత కోరవచ్చు. అటవీ, రెవెన్యూ, దేవాదాయ, వక్ఫ్ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలు కూడా పొందవచ్చు.

స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ ఈ పోర్టల్ నుంచి పొందవచ్చు. స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు చేసుకోవడం, ఈసీలు పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు పొందడం లాంటి సేవలు అందుబాటులోకి వస్తాయి.

ప్రభుత్వ భూములకు (నిషేధితజాబితాలోని.. 22ఏ) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టడానికి వీలుంటుంది.

జనవరిలో భూ యజమానులకు జారీ చేయనున్న తాత్కాలిక భూధార్‌తో భూ సంబంధిత సమగ్రమైన సేవలు ఈ పోర్టల్‌ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంకు రుణాలు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన కూడా ఈ పోర్టల్ ద్వారా జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతోపాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా ఉపయోగపడనుంది. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) రూపొందిస్తున్న ఈ పోర్టల్ చివరి దశకు చేరుకుంది.

# ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఏర్పాటుకు చర్యలు



– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**
ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం లో భాగంగా చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సిఎస్ఆర్, డిఎంఎస్టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

– గాదె ఇన్నయ్య అరెస్ట్ అప్రజా స్వామీ కం



**హనుమకొండ, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 25 :**
ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాల్గవ మహాసభలు డిసెంబర్ 28, 29వ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనగాం కుమారస్వామి మాట్లాడుతూ

ప్రజాస్వామిక హక్కుల కోసం గొంతెత్తిన గాదె ఇన్నారెడ్డి అరెస్ట్ అక్రమమని అన్నారు. ఆయనపై అక్రమంగా నమోదు చేసిన ఉప కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రశ్నించే గొంతులపై నమోదు చేస్తున్న ఉప నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూని చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం ప్రశ్నించే నాయకులను అక్రమంగా నిర్బంధాలు, అక్రమ కేసులతో జైలపాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజంలో ప్రజాస్వామిక విలువలు రాజకీయ ఆకాంక్షల కోసం రాష్ట్ర మహాసభలు తెలంగాణ ప్రజా ఫ్రంట్ నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బ్రాహ్మణీయ ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం మధ్యభారతంలో ఆదివాసీల మీద యుద్ధం కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని సహజ సంపదలు అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రజల భూములను ఆక్రమించి నిరాశ్రయులను చేస్తోందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని దెబ్బ తీసే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభల ద్వారా తెలంగాణ ప్రజాస్వామిక లక్ష్యాన్ని ప్రజలకు మరోసారి గుర్తు చేయడానికి నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రమేష్ చందర్, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడం కుమార్, టీపీఎఫ్ జనగాం జిల్లా కన్వీనర్ పాకాల వెంకన్న, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పాక కిరణ్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ కృష్ణ, తెలంగాణ రైతాంగ సమితి బాధ్యుడు ఇంద్రసేన, టీపీఎఫ్ జిల్లా నాయకులు సోమయ్య, రమేష్ ఎల్లయ్య, టీపీఎఫ్ జిల్లా నాయకులు జనగాం పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పిఐ (ఎ) పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాస్ అతవాలే 66వ జన్మదిన వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**
ఆర్పిఐ (ఎ) పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అతవాలే 66వ జన్మదిన వేడుకలను పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రహేమత్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పార్టీని ప్రజల ముందుకు తీసుక వెళ్లి ప్రజా సమస్యలపై నిరంతరం శక్తి వంచనమేరా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు సరిగా అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వం 500 సిలిండర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదరా సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ (ఏ) జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మా బెనిఫిట్స్ మాకివ్వండి!

- రూ. 650 కోట్లలో ఇచ్చింది పదిశాతమే!
- 20 నెలలుగా ఎదురుచూస్తున్న 10 వేల మంది పెన్షనర్స్
- ఒక్కో రిటైర్డ్ ఉద్యోగికి ప్రభుత్వం రూ. 25 లక్షల నుంచి 80 లక్షలు బాకీ!
- ఆర్థిక, అనారోగ్య సమస్యలతో రిటైర్డ్ ఉద్యోగుల వెతలు
- రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ నిరాహార దీక్ష

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 25, 2025**

రిటైర్డ్ ఉద్యోగుల (పెన్షనర్లు) వెత లు అన్నీ ఇన్నీ కావు. తమ రిటైరేమెంట్ బెనిఫిట్స్ రాక తీవ్ర ఆవేదనలో రిటైరైన ఉద్యోగులున్నారు. ఇదిగో అదిగో అంటూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదే తప్ప రావాల్సిన బెనిఫిట్స్ ఇంతవరకు అం దలేదని వారు వాపోతున్నారు. బెనిఫిట్స్ ను ఇవ్వాలని కోరితే ఎన్నికలున్నాయి.. త ర్వాత చూద్దామనే సమాధానాలు చెబు తూ ప్రభుత్వ పెద్దలు దాటవేస్తున్నారని ఆ వేదన వ్యక్తంచేస్తున్నారు. బెనిఫిట్స్ అంద క.. వైద్య ఖర్చులకూ డబ్బుల్లేక పలువురు తనువుచాలిస్తుంటే, మరికొందరు మంచానికే పరమితమవుతున్నారు. పిల్లల పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు. తీసుకున్న అప్పులకు, లోన్‌లకు ఈఎంఐలు, అసలు, వడ్డీలు కట్టలేక జీవనమజిలి చివరి అంకంలో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షా కార్యక్రమాన్ని చేపట్టింది. జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులు అంతా కలిసి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నాలో పాల్గొనగా, మిగతా అన్ని జిల్లాల్లో వారు ధర్నా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ఇప్పటివరకు 33 మంది చనిపోయారు..**

ఉద్యోగ విరమణ (రిటైరేమెంట్) పొందాక జీవితకాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్లు, బంధువులు, ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఏదైనా అనారోగ్యం బారినపడితే వైద్య ఖర్చు లక్షల్లో అవుతోంది. ఈహెచ్ఎస్ స్కీం సరిగా అమలుకాకపోవడంతో లక్షలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమతలేక రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు 33 మంది చనిపోగా, నలుగురు మిస్సింగ్ (మనోవేదనతో) అయ్యారు. మరో 16 మంది లేవకుండా మంచానికే పరిమితమయ్యారని జేఏసీ నాయకులు చెప్తున్నారు. తమ బెనిఫిట్స్‌పై ప్రభుత్వం పలుమార్లు సమీక్ష చేసినా.. సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదని అంటున్నారు. తాము ప్రాణాపాయస్థితిలో ఉంటన్నామని తమ బెనిఫిట్స్ తమకు ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగులు వీడియోలను సైతం పోస్టు చేస్తున్నారంటే వారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం మాత్రం ఏమాత్రం చలనం లేకుండా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**రావాల్సింది 25 లక్షల నుంచి 80 లక్షలు..**

ఆర్థిక భారంతో రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైరేమెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైరేమెంట్‌లు ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 వేల మంది రిటైరైన వారున్నారు. ఇక 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పదవీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో ఉద్యోగులు స్థాయిని బట్టి ఒక్కొక్కరికి కనీసం రూ. 25 లక్షల నుంచి అత్యధికంగా రూ. 80 లక్షల వరకు రావాల్సి ఉంది. ఇందులో జీపీఎఫ్ కింద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ. 12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.1 6 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ. 7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ. 5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ. 20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంటుంది.

**585 కోట్లు ఒకేసారి ఇవ్వాలి..**

ముప్పు ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులకు రిటైరేమెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ పెంచిన ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 10 వేల మంది రిటైర్ అయినవారున్నారు. వీరంతా పదవీ విరమణ పొంది 20 నెలలు అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 650 కోట్లు రావాల్సి ఉంది. అయితే వీరికి ఇప్పటివరకు ఇందులో 10 శాతం అంటే బకాయిలే విడుదల చేశారు. ఇంకా రూ. 585 కోట్లను పెండింగ్‌లోనే ప్రభుత్వం పెట్టింది. వీటిని ఇన్‌స్టాల్‌మెంట్లలో కాకుండా ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా రిటైర్ అయిన ఉద్యోగులు పనిచేసినకాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నింటినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వం నుంచే ఈ విధానం అటకెక్కింది.

**బెనిఫిట్స్ ఇవ్వండంటే సర్పంచ్ ఎన్నికలన్నారు..**

33 జిల్లాల్లో ఒకరోజు నిరాహార దీక్ష ను చేపట్టాం. పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులు విడుదల చేయాలని కోరితే సర్పంచ్ ఎన్నికలున్నాయని ఆగాలని మొన్నటిదాక అన్నారు. ఇప్పుడు ఎన్నికలు కూడా అయిపోయాయి. మరీ మా రిటైరేమెంట్ బెనిఫిట్స్ ఎప్పుడిస్తారు. ఇన్‌స్టాల్‌మెంట్‌లో కాకుండా ఒకేసారి మొత్తం విడుద ల చేయాలి. బెనిఫిట్స్ విడుదల చేయకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. ఏమాత్రం మా సమస్యపై స్పందించడంలేదు. ఇప్పటివరకు కేవలం రూ. 65 కోట్లే విడుదల చేసింది. మిగిలిన రూ. 585 కోట్ల ను ఒకేసారి విడుదల చేయాలి. రిటైర్ అయిన ఉద్యోగులు ఆర్థిక, అనారోగ్య ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈవారంలో మా భవిష్య త్ కార్యాచరణను ప్రకటించాల్సి ఉంటుంది.

**కే లక్ష్మయ్య, ప్రభుత్వ పెన్షన్‌దారుల జేఏసీ చైర్మన్**

## తల్లిదండ్రుల ఫోన్లకు ఇంటర్ మోడల్ హాల్‌టికెట్లు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**

సెకండియర్ హాల్‌టికెట్లపై ఫస్టియర్ మార్కుల లింక్ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు ఇంటర్ బోర్డు పలు వినూత్న చర్యలు చేపట్టనుంది. ఇప్పటివరకు విద్యార్థులు కళాశాలకు హాజరయ్యారని లేదా గైర్హాజరయ్యారని ప్రతిరోజూ తల్లిదండ్రుల ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్న బోర్డు అధికారులు.... తాజాగా మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.
వచ్చే ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం




చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.
ద్వితీయ సంవత్సరం హాల్‌టికెట్లపై ఫస్టియర్ మార్కుల లింక్ ఇస్తారు. దీని వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలు ఫస్టియర్‌లో ఏ సబ్జెక్టుల్లో పాసయ్యారు? వేటిలో తప్పారో తెలుసుకోవచ్చు. దీంతో 10 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.
గతేడాది వరకు ప్రశ్నపత్రాలను ముద్రించి... ప్రింటర్ నుంచి ఇంటర్ బోర్డుకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేవారు. దీనివల్ల కొన్నిసార్లు ప్రశ్నపత్రాల బండిళ్లు తారుమారయ్యేందుకు అవకాశముండేది. ఈసారి ప్రింటర్ నుంచి నేరుగా జిల్లా కేంద్రాలకే తరలిస్తారు. ప్రశ్నపత్రాలను తరలించే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేస్తున్నారు. దాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తారు.

## పెన్సిల్ గొంతులో దిగి విద్యార్థి మృతి

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 25, 2025**

కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో ఘటన పెన్సిల్ గొంతులో దిగి విద్యార్థి మృతిచెందిన సంఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడారపు విహార్(6) నాయకన్ గూడెంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటర్వెల్ సమయంలో తోటి పిల్లలతో ఆడుతూ ఉండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఆ సమయంలో తన జేబులో ఉన్న పెన్సిల్ గొంతులోకి దిగింది. తీవ్ర రక్తస్రావం కావడంతో విహార్‌ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. బాలుడు మృతితో విద్యార్థి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## క్రిస్మస్ పండగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి

**- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి:**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**





క్రిస్మస్ పండుగను ప్రజలందరూ మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని సోమగూడెంలో గల కల్వరి చర్చి లో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజలు ప్రతి పండుగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని, ఈ నేపథ్యంలో క్రిస్మస్ పండుగకు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చి కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 90 అంశాలు.. శాఖలవారీగా నిశిత ప్రశ్నలు

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 25, 2025**

- పెండింగ్ ప్రజా సమస్యలపై సీఎం ఆరా
- రైజింగ్ తెలంగాణ కార్యాచరణకు ఆదేశం
- శాఖాధిపతుల సమావేశంలో దిశానిర్దేశం

పరిపాలన వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రెండు రోజుల క్రితం సచివాలయంలో జరిగిన శాఖాధిపతుల అంతర్గత సమావేశంలో ముఖ్యమంత్రి లోతుగా సమీక్ష జరిపినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవడంతో ఇప్పటివరకూ చేసిన పనులు, పెండింగులో ఉన్నవి.. వాటిని చేపట్టడానికి తీసుకుంటున్న చర్యలపై శాఖల వారీగా ఆయన ఆరా తీసినట్లు తెలుస్తోంది. దాదాపు 90కి పైగా అంశాలపై సీఎం నిశితంగా ప్రశ్నించడంతో శాఖాధిపతులందరూ అప్రమత్తమయ్యారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో 3 నెలలు మాత్రమే మిగిలినందున బడ్జెట్ లక్ష్యాల మేరకు పెండింగ్ పనుల పూర్తికి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం సూచించినట్లు సమాచారం. కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్)తో పాటు ఇతర గ్రాంట్ల కింద నిధులు రాబట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం పూర్తికావస్తున్నా విభజన చట్టంలోని అంశాలు కొన్ని పరిష్కారం కాకపోవడానికి కారణాలను శాఖాధిపతులు సవివరంగా చెప్పినట్లు సమాచారం.



వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, తెలంగాణకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది.

**క్యూర్‌పై దృష్టి**

ఓఆర్ఆర్ సరిహద్దు వరకూ గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని విస్తరించి 'కోర్ అర్బన్ ఆర్థిక ప్రాంతం' (క్యూర్) పేరుతో అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించి ఇక్కడ మౌలిక సదుపాయాలతో పాటు.. ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో అన్ని ప్రభుత్వశాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సమాచారం. 'రైజింగ్ తెలంగాణ' విజన్ డాక్యుమెంట్‌లో రంగాలవారీగా పేర్కొన్న లక్ష్యాల సాధనకు ఏయే శాఖలో ఏయే పనులు ఎప్పటిలోగా చేయాలనేది పక్కాగా వివరిస్తూ కార్యాచరణ పత్రం రూపొందించాలని నిర్ణయించారు.

**ఉద్యోగ వ్యవస్థలో పారదర్శకత**

మొత్తం ఉద్యోగాల సంఖ్య ఎంత, పనిచేస్తున్న ఉద్యోగులెందరు, ఏ కేటగిరీలో ఎందరున్నారు, ఇస్తున్న జీతభత్యాలెంత, వాటి పంపిణీలో పారదర్శకత ఉందా, దశాబ్దాల క్రితం మంజూరు చేసిన పోస్టులు ఇప్పటికీ అంతే సంఖ్యలో అవసరమా, వాటిని ఇతర అవసరాలకు మార్చుకునే అవకాశం లేదా తదితర అంశాలపై చర్చించారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ.. ఉద్యోగుల పరిపాలన వ్యవస్థలో పారదర్శకత తెచ్చేందుకు 'మానవ వనరుల నిర్వహణ' (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్– హెచ్ఆర్ఎం) వ్యవస్థను పక్కాగా ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ వ్యవస్థను పరిశీలిస్తే ఏ విభాగంలో ఎందరు ఉద్యోగులున్నారనేది తెలిసేలా రూపొందించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సీఎం నేరుగా ప్రతిశాఖ వివరాలు అడిగి నెలకోసారి సీఎస్, 3 నెలలకోసారి తాను లోతుగా సమీక్షిస్తామని చెప్పడంతో శాఖాధిపతుల్లో కదలిక మొదలైనట్లు అధికారవర్గాలు తెలిపాయి.

## ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో ప్రజల



సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అవసరం ఉన్నచోట 20 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బేతస్త మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**

పట్టణంలో గల బేతస్త మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కొరియోగ్రఫీ పాటలు, స్కిట్ అలాగే క్యాండిల్ సర్వీస్ ను నిర్వహించారు. బేతేస్త మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ జైపాల్ రెడ్డి ఏసుక్రీస్తు ప్రేమను తెలియపరుస్తూ, చక్కని వర్తమానం అందించారు. అనంతరం భోజనాలు స్వీట్స్ పంపిణీ చేశారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముక్రమ్ హుస్సేన్ అడుగులు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 25**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రంలోని సిర్పూర్(టీ) గ్రామపంచాయతీ రాజకీయాల్లో మాటలు ఎక్కువ%ౌ%పనులు తక్కువ అన్న విమర్శలు వినిపించే ఈ రోజుల్లో ఆ మాటలను తప్పుగా నిరూపిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడు సిర్పూర్(టీ) గ్రామపంచాయతీ 1వ నూతన వార్డు మెంబర్ ముక్రమ్ హుస్సేన్. ప్రజల సమస్యలను భుజాన వేసుకుని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ప్రజాప్రతినిధిగా ఆయన పేరు గ్రామంలో మార్మోగుతోంది.

పదవికి కాదు ప్రజలకు విలువ
వార్డు మెంబర్ పదవిని అధికారానికి ఉపయోగించుకునే నాయకులు చాలామంది.కానీ ముక్రమ్ హుస్సేన్ ఆ పదవిని ప్రజల సేవకు ఒక సాధనంగా మలచుకున్నారు.ప్రజల మధ్యే ఉండటం, వార్డు సమస్యలపై నిరంతరం దృష్టి పెట్టడం ఆయన పని విధానానికి నిదర్శనం.



**వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమ**
సిర్పూర్(టీ) 1వ వార్డులో మౌలిక సదుపాయాల కొరతపై ఆయన దృష్టి సారించారు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించాలనే పట్టుదలతో ముందుకు వెళ్తున్నారు.త్రాగునీటి సరఫరాలో లోపాలపై చర్యలు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చలు,వీధిదీపాల ఏర్పాటు,మరమ్మతులు,పారిశుధ్య పనుల్లో వేగం పెంచేలా ఒత్తిడి ఈ అన్ని అంశాలపై ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

**ప్రజల మధ్యే ఉండే నాయకత్వం**
ముక్రమ్ హుస్సేన్ నాయకత్వం ప్రత్యేకంగా కనిపించేది ఇక్కడే. ఆఫీసుల చుట్టూ మాత్రమే తిరిగే నాయకుడు కాదు ప్రజల వీధుల్లో తిరిగే ప్రజాప్రతినిధి.వృద్ధుల ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం, మహిళల ఇబ్బందులను వినడం, యువత అభిప్రాయాలకు విలువ ఇవ్వడం ఆయనకు సహజంగా మారింది.

**అధికారులను కదిలించే ధైర్యం**
సమస్య తెలిసినా మౌనంగా ఉండే నాయకత్వం కాదు ఆయనది. వార్డు సమస్యల విషయంలో సంబంధిత శాఖల అధికారులను నేరుగా సంప్రదిస్తూ, అవసరమైతే పదేపదే గుర్తు చేస్తూ, పనులు జరిగే వరకు వదలని పట్టుదల ఆయన బలం.పంచాయతీ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు సమస్యలను తీసుకెళ్లడంలో వెనుకాడటం లేదు.

**పేదల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ**
పేదలు, నిరుపేదల సమస్యలు వచ్చేసరికి ముక్రమ్ హుస్సేన్ స్పందన మరింత వేగంగా ఉంటుంది.ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులైన వారికి న్యాయం జరిగేలా సహకరిస్తారు ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, నిజంగా ప్రజలకు చేరాలనే ఆలోచన ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది.

**యువతకు దిశ చూపుతున్న నాయకుడు**
నేటి యువత రాజకీయాలపై ఆసక్తి కోల్పోతున్న తరుణంలో ముక్రమ్ హుస్సేన్ లాంటి నాయకులు ఒక నూతన దారి చూపిస్తున్నారు. రాజకీయాలు అంటే సేవ,నాయకత్వం అంటే బాధ్యత ప్రజలతో ఉండటమే అసలైన బలం ఈ భావనను తన ప్రవర్తనతోనే యువతకు నేర్పుతున్నారు.

**సిర్పూర్(టీ) అభివృద్ధిలో కీలక పాత్ర**
గ్రామ అభివృద్ధి అనేది దీర్ఘ ప్రయాణం.ఆ ప్రయాణంలో నిజాయితీగా నడిచే నాయకుడు ఉంటే ఫలితం తప్పకుండా కనిపిస్తుంది.సిర్పూర్(టీ) గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రయాణంలో 1వ వార్డు మెంబర్ ముక్రమ్ హుస్సేన్ ఒక కీలక పాత్రధారిగా నిలుస్తున్నారు.

**ప్రజల విశ్వాసమే అసలైన గుర్తింపు**
పదవులు వస్తాయి పోతాయి కానీ ప్రజల విశ్వాసమే నాయకుడి అసలైన సంపద.ఆ విశ్వాసాన్ని ప్రతి రోజు తన పనితో పెంచుకుంటూ సిర్పూర్(టీ) 1వ వార్డులో ముక్రమ్ హుస్సేన్ ప్రజల నమ్మకానికి ప్రతీకగా మారుతున్నారు.

# జీసస్ పెనుయేలు మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**
పట్టణంలోని విద్యానగర్ జీసస్ పెనుయేలు మినిస్ట్రీస్ లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సాదు యేసుపాదం, వై విజయ్ కుమార్ లు మాట్లాడుతూ, ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని, ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘస్తులకు నూతన వస్త్రాలను పంపిణి చేశారు.

# విద్యారంగంపై ఖర్చు... మానవ వనరుల వృద్ధికి పెట్టుబడి



**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబరు 25, 2025**
**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
సమీక్షలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో అదనపు కలెక్టర్ శ్రీజ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చు పిల్లల భవిష్యత్తు, మానవ వనరుల వృద్ధికి పెడుతున్న పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పిల్లలకు పోషకాహారం అందించి ఆరోగ్యవంతులుగా, విజ్ఞానవంతులుగా తయారు చేస్తే రానున్న రోజుల్లో రాష్ట్ర సంపద పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల వారితో పోటీపడితేనే 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని తెలంగాణ చేరుకుంటుందని చెప్పారు. అందుకోసం కలెక్టర్లతోపాటు జిల్లా అధికారులు ప్రతినెలా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను పర్యవేక్షించి... విద్యార్థుల పురోగతి, సమస్యల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో విద్య, సంక్షేమంపై జిల్లా అధికారులతో బుధవారం భట్టి విక్రమార్క సమీక్షించారు. విద్యాసంస్థల వారీగా పురోగతిని, సమస్యలను తెలుసుకున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఏటా నిబంధనల ప్రకారం రెన్యువల్ చేసుకోవాలన్నారు. వాటికి నిబంధనల ప్రకారం అనుమతులివ్వాలని, తప్పిదాలు జరిగితే బాధ్యులపై చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు లక్షిత లబ్ధిదారులకు చేరాలని, పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ముఖ గుర్తింపు పద్ధతి(ఎఫ్ఆర్ఎస్)లో హాజరు నమోదు చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. గిరిజనులకు సమగ్ర వ్యవసాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఇందిర సౌర గిరి జలవికాస పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోడు భూములపై హక్కులు పొందినవారికి సౌర విద్యుత్తు, పంపుసెట్లు, బిందు సేద్యం, ప్లాంటేషన్ కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వరంగ సంస్థల భవనాలపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొని... హరిత ఇంధనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను కలిసి జరుపుకోవాలి







**- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (తెలుగు వెలుగు ):**
కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల ఐఈఎం చర్చ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రతి పండుగను ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరూ సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయలతో పాటు ఒక ప్రయాణం ఉచితంగా అందిస్తుందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అడ్మిషన్ రుసుములు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1వ తేదీ నుండి కుట్టు మిషన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై, 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నగర అభివృద్ధి కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టిఎమ్ఐడిసి నుండి అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసే అవకాశం ఉందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. జైపూర్, భీమారం మండలాలలో అంబేద్కర్ భవన్, 25 లక్షల రూపాయలతో జగ్జీవన్ రామ్ భవన్, 25 లక్షల రూపాయలతో షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టడం జరిగిందని, అధికారులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించేందుకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా 2 వేల రూపాయలకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే వేసవికాలంలో చెన్నూరు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటివరకు 6 వేల ఇండ్లు బేస్మెంట్, 2 వేల 300 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో 4 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 11 ఇండ్లు పూర్తి చేయబడి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇండ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భూమి కలిగి ఉండి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు ఎన్ కౌంటర్లలో ఏడుగురు మావోయిస్టులు మృతి!









**ఛత్తీస్ గఢ్/ఒడిశా తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 25**
ఛత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మొత్తం ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో ఇద్దరు, ఒడిశాలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని గుమ్మా అటవీ ప్రాంతంలో నిన్న అర్ధరాత్రి ఒడిస్సా కు చెందిన ప్రత్యేక బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను ఏసీఎం బారి, బీపీఎం అమరిత్ గా గుర్తించారు. వీరు సివిల్ డ్రెస్లో ఉండి మావోయిస్టులకు అవసర మయ్యే వస్తువులు సరఫరా చేసే టీమ్ రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఒక 303 రైఫిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఒడిస్సా పోలీస్ డీఐజీ ఆపరేషన్స్ అఖిలేశ్వర్ సింగ్ తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలో జరిగినట్టుగా చెప్పబడుతున్న ఎన్కౌంటర్లో పాక హనుమంతు మృతి చెందినట్లు సమాచారం ఇది బూటకపూఎన్కౌంటర్ గా పాక హనుమంతు ఏ గణేష్ ను ముందుగానే పట్టుకొని కాల్చి చంపారని ప్రజాసంఘాలవారు ఆరోపిస్తున్నారు.

# రంగాపూర్ కల్వరీ టెంపుల్లో మిన్నంటిన క్రిస్మస్ వేడుకలు



హుజూరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి,డిసెంబర్ 25:
హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలోని కల్వరీ టెంపుల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా రెవరెండ్ డాక్టర్ పి. ఆర్. నెల్సన్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరీ సోదరులు భక్తిశ్రద్ధలతో క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించిన భక్తులు చర్చికి పోటెత్తారు. ఈ సందర్భంగా యువత ప్రదర్శించిన స్కిట్స్, చిన్న పిల్లల నృత్యాలు మరియు క్రీస్తు జననం పై ప్రదర్శించిన నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం.





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్లోని అంబేడ్కర్ స్టేడియంలో కిసాన్ గ్రామీణ వేళాను మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా దత్తాత్రేయను డప్పు చప్పట్లతో వేల తాళాలతో ఆహ్వానం పలికారు .కిసాన్ గ్రామీణ ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు సీడ్స్ డైరీ ఆర్గానిక్ స్టోర్స్ ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు తమ భూములను భూసార పరిచయం చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరికరణ జరుగుతుందని గ్రామ గ్రామాలు కూడా స్వావలమ్మన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు. కిసాన్ జాగరణ అధ్యక్షులు ,కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుంది అని తెలిపారు. గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక , ముఖ్యంగా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుకై వారిని చైతన్యపరచుటకై కిసాన్ జాగారం 2022- 23 ఈ సంవత్సరం 25 లో కూడా ఈ కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తు, నూతన శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అలాగే అధిక ఉత్పత్తి చేసే విత్తనాలు నూతన పద్ధతులు ద్వారా అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, అధిక పంటలు పండించుకునేందుకు రైతులు చైతన్యపరిచే లక్ష్యమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు .గ్రామీణ ప్రజల ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్థితుల ఏవిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్షణం తెలిపారు .ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్ష నియమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని కూడా లాభదాయకంగా మార్చాలని ప్రయత్నం ఈ కిసాన్ గ్రామీణ మేలని ఇలాంటి గ్రామీణ మేళాలు రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు. కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగింది అని తెలిపారు. రైతులకు , పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి మరి రైతులతో పాటుగా చేపల పెంపకం గొర్రెల పెంపకం డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు, ఎంపీ ఓ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు , రైతులు పాల్గొన్నారు. రైతులను జాగ్రత్తగా అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న వరంగల్ ఎమ్మెల్సీ సారయ్య



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని గురువారం వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి రాగానే ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

## భీమేశ్వర స్వామి సేవలో బీహార్ డీఐజీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని బీహార్ రాష్ట్ర డీఐజీ పోరిక సుధీర్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్ డీఐజీకి స్వామి వారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

- అభివృద్ధి పేరుతో కూల్చివేతలు తగదు..
- బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 25:**
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అక్రమంగా కూల్చివేసిన సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి అండగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నిలిచారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ అధికారులు సిరి శెట్టి మల్లేష్ జీవనాధారమైన ఇల్లును కూల్చివేయడంతో, మల్లేష్ కుటుంబంతో సహా అదే ప్రదేశంలో టెంట్ వేసుకుని న్యాయపోరాటానికి దిగారు. ఈ పోరాటానికి సంఘీభావంగా గురువారం సంధ్యారాణి అక్కడికి చేరుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే గారు మల్లేష్ కుటుంబానికి ఆధారమైన ఇల్లును కూల్చివేసి వారిని రోడ్డుమీదికి తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి అంటే నిర్మాణాలు జరగాలి కానీ కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదని అన్నారు. రామగుండం ప్రజల పరిస్థితి కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా వారినే రకరకాలుగా వేధిస్తూ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యేలా వారి పాలన సాగుతోందని ఆరోపించారు. మల్లేష్ కు తక్షణమే న్యాయం చేయాలని, కూల్చివేసిన అదే స్థలంలో మళ్లీ షాపు/ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్,
సులువ లక్ష్మీనరయ్య, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, కుమ్మరి మల్లేష్, అందే రాజ్ కుమార్, పంగ రవి, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు, మీస వికాస్, జక్కుల పద్మ, వంశీ, ఏరుకొండ తిరుపతి, హనుమాన్ల వెంకటేష్, కళ్యాణ్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణారెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 25**
వెల్దుర్తి, మన తెలంగాణ. మండల కేంద్రమైన మాసాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొందిల లక్ష్మణ్ గౌడ్, గత పది రోజుల క్రితం మృతి చెందాడు. గురువారం లక్ష్మణ్ గౌడ్, దశదినకర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా వారి కుటుంబాన్ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి పరామర్శించారు. లక్ష్మణ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కృష్ణారెడ్డి లక్ష్మణ్ గౌడ్ కుమారులు ధనరాజ్, లడ్డు లను పరామర్శించి సానుభూతి ప్రకటించారు లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని వారిని అన్ని విధాల ఆదుకుంటామని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు సిద్ధిరాములు, నర్సింలు, కిషన్ గౌడ్, పవన్, శ్రీను లతోపాటు పరువు నాయకులు ఉన్నారు.

# తెలంగాణ చౌక్ లో ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్ తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసరపు కిరణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కేక్ కట్ చేశారు. సందర్భంగా రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు ముఖ్యులు, వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజేందర్ రావు సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో రాజేందర్ రావు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేద ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత ముందు ఉండాలని పేర్కొన్నారు. రాజేందర్ రావు నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని అంజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రరావుకు అంజన్ కుమార్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నాయకులు ఎం రాజేందర్, వెన్నం రజిత రెడ్డి, జమాలుద్దీన్, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్,సలీముద్దీన్, దన్ను సింగ్, కుంభాల రాజు కుమార్, మాచర్ల ప్రసాద్, మీస రమాదేవి, ఆకుల నరసయ్య, జక్కని ఉమాపతి, ఎండి చాంద్, సరీళ్ల రతన్ రాజు, కోడూరి రవీందర్ గౌడ్, పోరండ్ల రమేష్, అనంతల రమేష్, ఉప్పరి రవి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, లక్ష్మణ్ రాజు,కుర్ర పోచయ్య, దీకొండ శేఖర్,పొన్నం మధు, తోవీటి సామ్రాట్,మేకల నరసయ్య, రేగొండ సందీప్, సర్వర్, సలీం, ఊకంటి రవీందర్ రెడ్డి, బషీరుద్దీన్, రాజేశ్వరరావు, సత్తినేని శ్రీకాంత్, ముక్క భాస్కర్, వాసాల రవీందర్, కరీం, ఆసిఫ్, గండి రాజేశ్వర్, గండి గణేష్ తాండ్ర శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసిని సందర్శించిన స్వతంత్ర డైరెక్టర్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 25:**
ఎన్టిపిసి ప్రాజెక్టును సంస్థ స్వతంత్ర డైరెక్టర్లు ఐదుగురు గురువారం సందర్శించారు. ఎన్టిపిసి పర్మనెంట్ టౌన్షిప్ కు చేరుకున్న స్వతంత్ర డైరెక్టర్లు అయిన టీ.అనిల్ కుమార్, డాక్టర్ జి.అనిల్ కుమార్, డాక్టర్ కె.గాయత్రిదేవి, సుశీల్ కుమార్ చౌదరిలను ఈడీ చందన్ కుమార్ సామంత ఆహ్వానించారు. అనంతరం ఉన్నతాధికారులతో కలిసి స్వతంత్ర డైరెక్టర్లు తెలంగాణ విద్యుత్ ప్రాజెక్టు తోపాటు రామగుండం ఏడో యూనిట్ ను సందర్శించారు. అనంతరం రిజర్వాయర్ లోని ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును పరిశీలించారు. రామన్న ప్రాంతంలో అధికారులు తీసుకుంటున్న కార్యాచరణ సామర్థ్యం, భద్రత ప్రమాణాలు, పర్యావరణ అంశాలను పరిశీలించి ప్రశంసించారు.



## అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు.



**తెలుగు వెలుగు**
**కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్ రేకుర్తి 18, 19వ డివిజన్లలో భారతదేశ ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్ ఆధ్వర్యంలో భూత్ అధ్యక్షులు పింగిలి ప్రతాప్ రెడ్డి, అన్నాజీ వినీత్, బండ రాకేష్, విద్యాసాగర్, గొల్లి రాజు, దుర్గం చంద్రయ్య, సంజీవరెడ్డి నిర్వహించారు. భారతదేశం మహానీయులు భారతదేశ సార్వభౌమాదికారం గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పిన నేతగా, ప్రపంచం మెచ్చుకున్న నేతగా, దేశానికి సుపరిపాలన అందించిన నేత అటల్ బిహారి వాజ్పేయి ని స్మరించుకుంటూ 101వ జయంతి సందర్భంగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

# జోగిపేటలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు






**తెలుగు వెలుగు , అందోల్**
క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్టమస్. యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఈ పండగ పర్వదిన సందర్భంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆర్సి చర్చిలో 24వ తేదీ అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించిన రోజును పురస్కరించుకొని ఆ చర్చి ప్రాంగణంలో ఉన్న క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరునాడు డిసెంబరు 25న క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేట ఆర్సీ చర్చ్ పాస్టర్ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనదని యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తున్నారని ఆయన అన్నారు.

## టీం వెలిచాల ఆధ్వర్యంలో రక్తదానం



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాలరాజేందర్ రావు జన్మదినం సందర్భంగా టీం వెలిచాల ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ప్రజా భవన్ లో రక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నిత్యం నిరుపేదల సంక్షేమం కోసం పాటు పడే వెలిచాల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని . రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.. తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 20 గ్రామపంచాయతీలకు గాను 11 స్థానాలు గెలిపించి సత్తా చాటారని కొనియాడారు.రక్తదానం చేసిన వారిలో అనంతుల రమేశ్,గుమ్మడి రాజ్ కుమార్,కొండ పర్శరాం,మూల రవీందర్ రెడ్డి,మీసాల శంకర్,తడ్కపల్లి రవీందర్,లింగంపల్లి శ్రావణ్,తాంద్ర శంకర్ బాబు,శనిగరపు సంతోష్, లక్ష్మణ్ రాజు ,పారుపల్లి వినోద్,ఆకుల ఉదయ్ .బోనాల అశోక్,కాసారపు కిరణ్ కుమార్,పంజాల కృపాసాగర్ తదితరులు ఉన్నారు.

## విశ్వనాథ్ చెస్ అకాడమీ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 25**
జ్యోతి నగర్, భగత్ నగర్ లోని విశ్వనాథ్ అకాడమీ లలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ , సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడా చిన్నారుల మధ్య ఈ వేడుకలు ఏర్పాటు చేశామని అనంతరం కట్ చేసి మాట్లాడుతూ క్రీస్తు ఈ లోకంలో ప్రేమ కరుణ ,జాలి ,దయ శాంతం ,సహనం ,వినయం వరకు ఎలా కలిగి ఉండాలో తన జీవితం ద్వారా యావత్ మానవాళికి ఒక సందేశాన్ని అందించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో క్రీడా చిన్నారులు ముందుకెళితే విజయం తథ్యమని వివరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడా చిన్నారులతో పాటుగా వారి తల్లిదండ్రులు కోచ్ కొప్పర్తి శివయ్య పాల్గొన్నారు.

## శాంతి సందేశమిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

- శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- గుడిసె సదానందం ఇంట్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మనోహర్ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం శాత్రాజ్ పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 1,2వ వార్డు అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, ఐత వెంకటేశం, రాజిరెడ్డి ,సాయి, బాబు, వెంకటేష్,ప్రకాష్,శ్రీకాంత్, అక్షయ్,అభిలాష్ పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు బోధనలు మానవాళికి స్ఫూర్తిదాయకం..

**-నీలం మధు ముదిరాజ్**
**-ఘనంగా క్రిస్మస్ వేడుకలు**
**-వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**



**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే యేసు క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా చిట్కుల్ పరిధిలోని బ్యులా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు,సోదర,సోదరీమణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిశేట్టి మల్లేష్ కు న్యాయం జరిగేదాక పోరాటం ఆగదు

**- నియంతృత్వ దుర్మార్గ పాలనను సభ్య సమాజం ఖండించాలి... బాధితులకు అండగా నిలువాలి**
**- రామగుండం మాజీ శాసనసభ్యులు, జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 25:**
అక్రమంగా కుల్చవేసిన సిరిశేట్టి మల్లేశంకు న్యాయం జరిగేదాక పోరాటం ఆగదని రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న నియంతృత్వ దుర్మార్గ పాలన సభ్య సమాజం ఖండించాలి... బాధితులకు అండగా నిలువాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మల్లేష్ చేపడుతున్న దీక్షకు అఖిలపక్ష జే.ఎ.సి నాయకులు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ
గత రెండు సంవత్సరాల కాలంగా సుందరీకరణ అభివృద్ధి సాకుతో
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కోనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు. గత 5 రోజులగా దీక్ష చేస్తున్న ఇక్కడి ఎమ్మెల్యే గాని సింగరేణి అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం సరైందికాదన్నారు. ఉద్యమాల పురిటగడ్డ గోదావరిఖనిలో కార్మిక సంఘులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకోని జే.ఎ.సిగా ఎర్పాడి మల్లేష్ కుటుంబానికి అండగా నిలిచామన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసి లక్ష్మీ నగర్ ఓల్డ్ ఆశోక్ టాకీస్ స్థానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటం మల్లేష్ కుటుంబానికి ఈ ప్రాంతంలోని మానవతవాదులంతా స్పందించి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష జే.ఎ.సి నాయకులు మూల విజయ రెడ్డి, పర్లపల్లి రవి, గోపు అయులయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, సీఐటీయూ రాజి రెడ్డి హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు, వేముల అశోక్, ఐఎఫ్టియు నాయకులు కృష్ణ, తెలంగాణ జాగృతి నాయకులు నిట్టూరి రాజుతో పాటు కల్వచర్ల కృష్ణ వేణి, కౌశిక లత, గాధం విజయ, జనగామ కవిత సరోజినీ, బాదె అంజలి, మేడి సదానందం, బుర్రి వెంకటేష్, జిట్టవేని ప్రశాంత్, కుమార్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామక్రిష్ణ, గుంపుల లక్ష్మి, కనకలక్ష్మి, గుర్రం పద్మ,

## అసత్య ప్రచారాలపై ఉక్కుపాదం చట్టబద్ధ చర్యలతో సమాధానం ఇచ్చిన

## - మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు







**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత కొంతకాలంగా పట్టణం, దర్మారం శివారులో ఉన్న అంజనా టౌన్‌షిప్ పై కావాలనే సాగుతున్న అసత్య, అవాస్తవ, ఆధారరహిత ప్రచారాలు పట్టణ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నంగా మారుతున్న నేపథ్యంలో, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు గట్టి, స్పష్టమైన, చట్టబద్ధమైన స్పందనతో ముందుకు వచ్చారు.
మీడియా ముసుగులో కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత స్వార్థాలు, రాజకీయ కక్షలు, భూదందాల ఆశలతో కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ అంజనా టౌన్‌షిప్ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేలా జరుగుతున్న ఈ అసత్య ప్రచారాలను ఇకపై సహించబోమని స్పష్టంగా హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, అంజనా టౌన్‌షిప్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, లేఅవుట్ పత్రాలు, ప్రభుత్వ శాఖల ఆమోదాలు, చట్టబద్ధ రికార్డులు, భూమి హక్కులకు సంబంధించిన ఆధారాలు మీడియా ముందు ఉంచారు. టౌన్‌షిప్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చట్టసమ్మతంగా అభివృద్ధి చేయబడుతోందని, ఎలాంటి అక్రమాలు లేవని ఆధారాలతో సహా వివరించారు.
అదేవిధంగా వాస్తవాలను తెలుసుకోకుండా, ఒక్క పక్షపు సమాచారం ఆధారంగా, కావాలనే తప్పుడు వార్తలు ప్రచురించిన సంబంధిత పత్రికలు టీవీ చానళ్లకు లీగల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. ప్రజలలో భయాందోళనలు సృష్టించే విధంగా అసత్య వార్తలు ప్రచారం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.
ఇక ఈ మొత్తం అంశంపై జిల్లా కలెక్టర్ కి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కి (సీపీ) అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అసత్య ప్రచారాల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో గుర్తించి, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
నిజాయితీగా పనిచేస్తున్న సంస్థలు, వ్యక్తులను దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న ఈ రకమైన ప్రచారాలు సమాజానికి హానికరమని, ప్రజలు వాస్తవాలను గ్రహించి అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలను జమ్మికుంట ప్రజలు ఎప్పటికీ సహించరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
చివరగా, నిజాయితీగల జర్నలిజాన్ని గౌరవిస్తామని, కానీ అసత్యాలు, తప్పుడు ఆరోపణలు, బ్లాక్‌మైలింగ్ తరహా ప్రచారాలు చేస్తే మాత్రం చట్టపరమైన పోరాటం తప్పదని తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు స్పష్టమైన సందేశం ఇచ్చారు.
ఈ ఘటన జమ్మికుంట పట్టణంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది.

## జాతీయ యోగాలో పతకాలు సాధించాలి

**- రాష్ట్ర యోగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.రెడ్డి**




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 25**
జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో జరగనున్న 50వ జాతీయ స్థాయి జూనియర్స్ , సబ్ జూనియర్స్ యోగా ఛాంపియన్షిప్ లో తెలంగాణ క్రీడాకారులు అధిక సంఖ్యలో పతకాలు సాధించాలని రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈనెల 27వ తేదీ నుండి 30 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే 36 మంది సభ్యులతో కూడిన తెలంగాణ జట్టు గురువారం ఉదయం హైదరాబాదు నుండి రాంచీకి పయనమైంది. ఈ సందర్భంగా తెలంగాణ యోగా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ రెడ్డి అభ్యర్థన మేరకు రాజా బహుదూర్ వెంకట్ రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ అధ్యక్షులు కొండ లక్ష్మీకాంతరెడ్డి 36 మంది యోగాక్రీడాకారులకు ట్రాక్ సూట్లను స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారిని తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ సహా రాష్ట్ర సంఘం బాధ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. వీరిచ్చిన ప్రోత్సాహంతో క్రీడాకారులు తెలంగాణను పతకాల పట్టికలో ముందంజలో నిలపాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీలో స్వర్ణ పతకాలు సాధించే క్రీడాకారులకు రూ.5వేల నగదు పారితోషకాన్ని అందించనున్నట్లు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జాల మనోహర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యోగా సంఘం ఇంచార్జ్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ,నిజామాబాద్ కరీంనగర్ రంగారెడ్డి జిల్లాల యోగ సంఘం ప్రధాన కార్యదర్శులు గంగాధర్, జి. రామకృష్ణ , రాజు, అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు మనోజ్ కుమార్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని, భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను గాంధీ చౌరస్తాలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా ముందుగా అటల్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో గాంధీ చౌరస్తా మారుమ్రోగింది.
ఈ కార్యక్రమంలో మాట్లాడిన బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ..అటల్ బిహారీ వాజపేయి భారత రాజకీయాల్లో ఒక యుగపురుషుడని, ఆయన నాయకత్వం దేశానికి స్థిరత్వం, గౌరవం తీసుకువచ్చిందని అన్నారు. రాజకీయాల్లో విభేదాలు ఉన్నా వ్యక్తిగత ద్వేషాలకు తావివ్వని అజాతశత్రువుగా అటల్ జీ పేరుగాంచారని కొనియాడారు.
జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ%ో
%అటల్ బిహారీ వాజపేయి కేవలం రాజకీయ నాయకుడే కాకుండా గొప్ప కవి, తత్వవేత్త, దూరదృష్టి గల పాలకుడని అన్నారు. "ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. పార్టీలు ఏర్పడతాయి.. కనుమరుగవుతాయి.. కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుంది" అనే అటల్ జీ మాటలు ప్రతి భారతీయుడి హృదయంలో నిలిచిపోయాయని గుర్తు చేశారు.
అణు పరీక్షలు చేయవద్దని అమెరికా వంటి శక్తివంతమైన దేశాలు ఒత్తిడి తెచ్చినా వెనుకడుగు వేయకుండా అణు పరీక్షలు నిర్వహించి భారతదేశ సార్వభౌమత్వాన్ని ప్రపంచానికి చాటిన ధైర్యశాలి నాయకుడు అటల్ జీ అని అన్నారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం ఘన విజయం సాధించడానికి అటల్ బిహారీ వాజపేయి దృఢమైన నాయకత్వమే కారణమని తెలిపారు.
భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతిని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించడం ఆయన మంచి పాలనకు నిదర్శనమని అన్నారు. దేశాభివృద్ధి, జాతీయ ఐక్యత, సమగ్ర వికాసమే అటల్ జీ ఆశయమని, వాటిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పిలుపునిచ్చారు.
భావితరాలకు అటల్ బిహారీ వాజపేయి జీవితం ఒక స్ఫూర్తిదాయక మార్గదర్శకమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి దేశ సేవలో ముందుకు రావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో
జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
అటల్ బిహారీ వాజపేయి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# ప్రపంచ శాంతి, ప్రేమ కు ఏసుక్రీస్తు భోదనలు ఆదర్శం

- క్రైస్తవ కుటుంబాలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి
- పేద క్రైస్తవ కుటుంబాలకు రైస్ బ్యాగ్ లు పంపిణి




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 25:** క్రిస్మస్ డే సందర్భంగా గోదావరిఖనిలోని కల్వరి సువార్త సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేళ్ళ హరీష్ రెడ్డి పాల్గొని క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్టర్ జీవరత్నం తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. 30మంది పేద క్రైస్తవ కుటుంబాలకు 25కిలోల రైస్ బ్యాగ్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు అంటే కెసిఆర్ కి అమితమైన ప్రేమ అని అన్నారు కెసిఆర్ పాలనలో క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాలికి శాంతి, ప్రేమా, సేవాగుణం నేర్పించాయని పేర్కోన్నారు. రామగుండం ప్రజలు అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని, అధికారులు, పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలు పాటిస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఇండ్లు కూల్చడమే ప్రజా పాలననా అని ప్రశ్నించారు. ప్రజలు సంఘటితమైతే రౌడీ పాలన అంతమవుతుందని సూచించారు. ప్రస్తుతం రామగుండం దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుతుందని కాలుష్యాన్ని తరిమికొట్టి ఆరోగ్య సేవ గుణం గల రామగుండంగా తీర్చిదిద్దేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్ రావు, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి, సిగిరి రాము, కొండా సురేష్, పొయిల రవి, రాములు అనిల్, అల్లి గణేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ వలలో ప్రభుత్వ ఉద్యోగి

- 13 లక్షలు హంఫట్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
సైబర్ వలలో పడి ప్రభుత్వ ఉద్యోగి 13 లక్షలు పోగొట్టుకున్న సంఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వేములవాడ పట్టణానికి చెందిన ట్రాన్స్కో ఉద్యోగి ఆవునూరు భాస్కర్ తన మొబైల్ ఫోన్ కు వచ్చిన ఏపీకే ఫైల్ ఓపెన్ చేయడంతో ఫోన్ హ్యాకయి తన బ్యాంకు ఖాతాలోని 13 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి ట్రాన్స్ కో లైన్ మెన్ గా పనిచేస్తున్న భాస్కర్ తన ఖాతాలో ఉన్న నగదు మాయం కావడంతో లబోదిబోమన్నాడు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని పద్మశాలి కళ్యాణమండపంలో గురువారం భారత మాజీ ప్రధాని వాజ్ పెయి జయంతి వేడుకలను పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ లో జన్మించిన వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు పార్టీ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నియామకమైన అడ్వకేట్ రేగుల రాజ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు,వాసం మల్లేశం డాక్టర్ వెంకన్న, అన్నం నర్సయ్య, నేరెళ్ల సాయి,రాజు, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్, యశ్వంత్, సత్తయ్య, సాయి, తడక రాజు, మహిళ నాయకురాలు రాధిక తదితరులున్నారు.

# దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలి

- పి.సుగుణాకర రావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్ 'వాటర్ జంక్షన్'గా అభివృద్ధి చెందింది %–% మత్స్య సాగు వైపు రైతులు దృష్టి సారించాలి
వ్యవసాయ అనుబంధ రంగాలతోనే రైతుకు అధిక ఆదాయం : కిసాన్ గ్రామీణ మేళాలో వక్తల అభిప్రాయం
కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహిస్తున్న 'కిసాన్ గ్రామీణ మేళా' రెండవ రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా,కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్ రావు మాట్లాడుత
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎగువ మానేరు, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో నేడు ఒక వాటర్ జంక్షన్ (జల కూడలి) గా రూపాంతరం చెందిందని తెలిపారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, చేపలు, రొయ్యల పెంపకం (Aquaculture) వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచే విదేశాలకు చేపలు, రొయ్యలు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని ఆకాంక్షించారు.
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎల్. జలపతిరావు మాట్లాడుతు
రైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండా పంట మార్పిడి విధానాలు అనుసరించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్‌పీఓలు (FPOs) ద్వారా సంఘటితమై, పంటల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ బాధ్యతలను రైతులే స్వయంగా నిర్వహించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని స్పష్టం చేశారు.
ప్రముఖ వ్యవసాయ నిపుణులు, స్వామినాథన్ శిష్యులు వెంకటేశ్వర్లు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వాటికి సాధ్యమైన పరిష్కార మార్గాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి రైతులకు అంకితమిచ్చారు.
సదస్సులోని ఇతర ముఖ్యాంశాలు:
జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రభాకర్ గొర్రెల పెంపకం, చేపల పెంపకంలో ఉన్న లాభాలను వివరించారు.
కరీంనగర్ డైరీ జనరల్ మేనేజర్ శంకర్ రెడ్డి పాడి పరిశ్రమ రైతులకు ఎలా అండగా నిలుస్తుందో, కరీంనగర్ డైరీ పాత్రను వివరించారు.
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా మేళా ప్రాంగణంలో ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో పలువురు ఎఫ్‌పీఓ అధ్యక్షులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.
గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే దేశాభివృద్ధికి మూలాధారం అని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు

# సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు

- నేరడిగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్




**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరడిగుంట–మక్తగూడెం గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి కేకు కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన అందరితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేమ, కరుణ, ఐక్యతకు ప్రతీకగా స్వీట్లు పంపిణీ చేస్తూ చిన్నారులలో ఉత్సాహాన్ని నింపి, అన్ని కుటుంబంలో చిరునవ్వులు పండించారు. అన్ని మతాల పండుగలను గ్రామ పండుగలుగా భావిస్తూ, శాంతియుతంగా సమిష్టిగా జరుపుకునే సంబరాలే గ్రామాలకు బలమని చాటేలా ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ క్రిస్టమస్ అంటే క్రిస్టియన్లకు పవిత్రమైన రోజు అని అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా నా గ్రామ ప్రజలతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం పెద్దలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం







**- భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవోపేత రథోత్సవం – వేదమంత్రోచ్చారణలతో పుణ్యస్నానం**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ధర్మశాస్త్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరట్టు ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, అపూర్వ వైభవంతో జరిగింది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో జమ్మికుంట ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించింది.
ఈ పుణ్యదినాన ఉదయం నుంచే అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకార సేవలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని శాస్త్రోక్తంగా రథంపై ఆశీనుల్ని చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు "స్వామియే శరణమయ్యప్ప" అంటూ జయజయధ్వానాలు చేయగా ఆలయ పరిసరాలు భక్తినామస్మరణతో మార్మోగాయి.
పురవీధుల గుండా అంగరంగ వైభవంగా రథోత్సవం
శ్రీ అయ్యప్ప స్వామి రథోత్సవం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా అంగరంగ వైభవంగా సాగింది. ఈ రథయాత్రలో కేరళ సంప్రదాయ వాయిద్యాల నాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చండే, పంచవాద్యాలు, మేళతాళాల మధ్య స్వాముల నృత్యాలు, మహిళా కోలాటాలు, భక్తుల పాడిన అయ్యప్ప భజనలు వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.
పట్టణ ప్రజలు తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించి, పూలతో అలంకరించి స్వామివారికి హారతులు ఇచ్చారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ రథోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.
వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘన స్వాగతం
పురవీధుల గుండా సాగిన రథోత్సవం అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభం, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో స్వాగత కార్యక్రమం నిర్వహించారు.
ఆరట్టు (పుణ్యస్నానం) మహోత్సవం
ఆరట్టు ఉత్సవంలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న పవిత్ర కోనేరులో శ్రీ అయ్యప్ప స్వామి జలకాలాడడం (పుణ్యస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిపూర్వకంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి అనంతరం కోనేరులో స్నానం చేయించారు. ఈ పవిత్ర జలస్నానంతో పట్టణం శుభఫలితాలు, శాంతి, సౌభాగ్యాలు పొందుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు.
భక్తులతో కళకళలాడిన దేవాలయ ప్రాంగణం
ఆరట్టు సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అయ్యప్ప ఆలయ చైర్మన్ సిరిమల్ల జయేందర్ గురుస్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా, జమ్మికుంట అయ్యప్ప గురుస్వాములు, స్వాములు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
భక్తులు దీక్షా మాలలు ధరించి, శరణు ఘోషలు చేస్తూ స్వామివారి దర్శనం చేసుకున్నారు. మహిళా భక్తులు ప్రత్యేకంగా పాల్గొని భజనలు, హారతులతో ఉత్సవానికి మరింత శోభ చేకూర్చారు.
సంప్రదాయాలు %–% ఆధ్యాత్మిక సందేశం
ఆరట్టు ఉత్సవం ద్వారా శుద్ధి, శాంతి, సమైక్యత అనే ఆధ్యాత్మిక సందేశం అందరికీ చేరుతుందని పండితులు తెలిపారు. సమాజంలో ధర్మం, న్యాయం, సద్గుణాలు పెంపొందాలనే సంకల్పంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ పెద్దలు పేర్కొన్నారు.
విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, భద్రత, క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేశారు.
భక్తుల హర్షాతిరేకం
ఆరట్టు ఉత్సవం జమ్మికుంట పట్టణంలో భక్తి భావాన్ని మరింత బలపరిచిందని, ప్రతి ఏటా ఇదే వైభవంతో నిర్వహించాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ మహోత్సవం పట్టణ చరిత్రలో మరో గుర్తుండిపోయే ఆధ్యాత్మిక ఘట్టంగా నిలిచిందని పలువురు తెలిపారు.

# అందుబాటులో లేని రేబిస్ టీకా

- వేములవాడ ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకున్న వైనం
- వేములవాడలో 25 మందిపై పిచ్చికుక్క స్వైర విహారం
- సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసిన వైద్యులు
- ఉన్నతాధికారుల చర్యలు చేపట్టాలని బాధితుల డిమాండ్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ, పట్టణ ప్రజలను భక్తులను గురువారం ఉదయం కరిచింది. కుక్క కాటుకు గురైన బాధితులు వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లడంతో అక్కడ రేబిస్ ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడున్న వైద్య సిబ్బంది వారికి ప్రథమ చికిత్స చేసి సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రానికి మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి చాలామంది భక్తులు విచ్చేస్తుంటారు. అలాంటి సమయాల్లో భక్తులపై ఏదైనా పిచ్చికుక్క దాడి చేసిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అక్కడ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోతే వారి పరిస్థితి ఏంటని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. భక్తులతో పాటు పట్టణ ప్రజలకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో బాధితులు సిరిసిల్ల జిల్లా ఆస్పత్రికి ఎందుకు వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. వేములవాడ పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు రోజుకి కనీసం పదిమంది బాధితులు ఏరియా ఆసుపత్రికి రేబిస్ టీకా కోసం వస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన వారికి వైద్యులు టీకా లేదని చెప్పడంతో ఉసూరు మంటూ దూరభారమైనా సిరిసిల్లకు వెళ్లక తప్పడం లేదు. వృద్ధులు, వికలాంగులు ఇటువంటి సందర్భాల్లో సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో యాంటీ రేబిస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చూడాలని ఈ ప్రాంతవాసులు, భక్తులు కోరుతున్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456